


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 24-04-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 218 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### సీజేఐపై ఉపరాష్ట్రపతి

## అభిశంసన .. తిరస్కరణ

**దుష్ప్రవర్తన ఆధారంగా నోటీసు ● దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి**



దిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రపై ప్రతిపక్ష పార్టీలు తీసుకొచ్చిన అభిశంసన నోటీసును ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు తిరస్కరించారు. ఈ విషయంలో న్యాయకోవిదుల అభిప్రాయం తీసుకున్న అనంతరం వెంకయ్యనాయుడు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

భారత ప్రధాన న్యాయమూర్తికి ఉద్వాసన పలకాలంటూ గత శుక్రవారం కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలకు తరువాయి 2లో

### ఈనెల 30న విశాఖలో

## వంచన దినం

- గుడిలో లింగాన్నీ మింగిన ఘనుడు చంద్రబాబు
- లోకేష్, సీఎంకు కమీషన్లు వెళ్తున్నాయి
- సీఎం మోసపూరిత విధనాలు బయటపెడతాం
- కేంద్రం వైఖరికి నిరసనగా వైఎస్సార్‌సీపీ నిర్ణయం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్



అగిరిపల్లి: రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ అమలు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుసరిస్తున్న మోసపూరిత విధానాలు, పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో వంచన దినం పాటించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన కృష్ణా జిల్లా ఆగిరిపల్లి వద్ద పాదయాత్ర శిబిరంలో ఆదివారం రాత్రి జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు.

సమావేశానంతరం ఆయన శిబిరం వద్ద పార్టీ ఇతర నేతలు బొత్స సత్యనారాయణ, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ వెలగపల్లి వరప్రసాదరావు, కె.పార్థసారథి, భూమన కరుణాకర్‌రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30న ఉదయం నుంచి సాయంత్రం వరకూ 12 గంటల పాటు రాజీనామాలు చేసిన పార్టీ లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు నిరాహారదీక్ష చేసి నిరసన తెలుపుతారని చెప్పారు. ఆరోజున జగన్ తన పాదయాత్రను తరువాయి 2లో



## దేశంలోనే అద్భుతమైన నిర్మాణం

- పోలవరంతో రాష్ట్రం సస్యశ్యామలం
- అభివృద్ధిని అడ్డుకోవడమే ప్రతిపక్షం పని
- పోలవరంలో ముఖ్యమంత్రి బాబు

పోలవరం: పోలవరం లాంటి ప్రాజెక్టును ఇకముందు ఎన్నడూ చూడలేమని.. ఇది దేశంలోనే అద్భుతమైన నిర్మాణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పటివరకు 52.85 శాతం పూర్తయ్యాయని తెలిపారు. వచ్చే నెలలో అండర్‌గ్రౌండ్ డ్యామ్ పూర్తవుతుందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

పోలవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు, నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రంలో నీటికి కొరత ఉండదన్నారు. పోలవరం పూర్తిచేసే బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలో కరువు అనేదే ఉండకూడదని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. నీటి కొరత సమస్య అధిగమించేందుకు నదుల అనుసంధానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

**పోలవరంపై ప్రతిపక్షాల కుట్రలు**

పోలవరం ప్రాజెక్టు పూర్తికాకూడదని ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని చంద్రబాబు ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తికాకపోతే ప్రజలు ఇబ్బందులు పడి తమ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని.. దీన్ని అవకాశంగా తీసుకుని తమను గద్దె దించి వారు అధికారం చేపట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ టీవీ, పత్రికను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వంపై విషం చిమ్మడమే ఆ మీడియా పనిగా పెట్టుకుందన్నారు. కేంద్ర తరువాయి 2లో

## 27న తెరాస ప్లీనరీ

**ప్రతీ నియోజకవర్గం నుంచి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరు!**
**ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్**



హైదరాబాద్: ఈ నెల 27న జరగబోయే తెరాస ప్లీనరీలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై చర్చిస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని కొంపల్లిలో తెరాస ప్లీనరీ ఏర్పాట్లను మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తరువాయి 2లో

## వెంకయ్య నిర్ణయంపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాపై కాంగ్రెస్ సహా ఏడు పార్టీల ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు తోసిపుచ్చడంపై కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నోటీసును తోసిపుచ్చడం చట్టవిరుద్ధమైన, తొందరపాటు చర్య అని కాంగ్రెస్ అభివర్ణించింది. అభిశంసన నోటీసుపై ఉపరాష్ట్రపతి నిర్ణయాన్ని తమ పార్టీ సుప్రీంకోర్టులో సవాలు చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ మీడియాకు తెలిపారు.

'దీనిపై మేము కచ్చితంగా పిటిషన్ వేస్తాం. సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటాం' అని సిబాల్ అన్నారు. నోటీసు ఇచ్చే అధికారం తమకు ఉందని, అయితే దీనిపై ఉపరాష్ట్రపతి 'హడావిడి' నిర్ణయం తీసుకోవడం మాత్రం సరికాదని అన్నారు. '64 మంది ఎంపీల సంతకాలు, తగిన డాక్యుమెంట్లతో నోటీసు ఇచ్చినప్పుడు కేసును అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. లాయర్‌గా నేను కూడా సూపర్‌మెన్ తరువాయి 2లో

## ఆడపడుచుల ఆత్మగౌరవ పోరాట సమితి!?



హైదరాబాద్: సినీ నటుడు, జనసేనాని పవన్ కల్యాణ్‌పై నటి శ్రీరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవల పవన్ ట్విటర్ ద్వారా స్పందించారు. అనవసరంగా టీఆర్‌పీల కోసం తన తల్లిని తిట్టారంటూ ఆయన బాధపడ్డారు. ఆ తర్వాత తన కుటుంబంతో కలిసి ఫిలిం ఛాంబర్‌లో నిరసనకు దిగారు. తాజాగా పవన్

## దక్షిణాది రాష్ట్రాలకు రూ.80వేల కోట్ల నష్టం

అమరావతి: 15వ ఆర్థిక సంఘం నియమ నిబంధనలతో రాష్ట్రాలకు జరిగే నష్టంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని కేరళ ఆర్థిక మంత్రి థామస్ ఇసాక్ అన్నారు. మే 7వ తేదీన విజయవాడలో వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో జరిగే సమావేశం అజెండా ఖరారు నిమిత్తం ఆయన సోమవారం ఆంధ్రప్రదేశ్ వచ్చారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై స్పందించారు. 15వ ఆర్థిక సంఘం నిబంధనల వల్ల చాలా రాష్ట్రాలు నష్టపోతాయని థామస్ ఇసాక్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకే సుమారు రూ.80వేల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అందుకే విజయవాడలో జరిగే సమావేశం ఎంతో కీలకమైనదిగా భావిస్తున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల్ని ప్రాతిపదికగా తీసుకోవటం వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఒడిశా, పశ్చిమబంగా లాంటి రాష్ట్రాలకి నష్టం వాటిల్లుతుందని... ఇది మొత్తం సమాఖ్య వ్యవస్థకే దెబ్బ అని అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని రాష్ట్రాలను ఏకం చేసేందుకు సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమిళనాడు తప్ప ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాలు సానుకూలంగా స్పందించాయన్నారు. నిధుల్లో వాటా తగ్గినా ప్రోత్సాహకాలు ఇస్తామని తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రధాని తప్పుదారి పట్టించారని ఆరోపించారు. కర్ణాటక ఎన్నికలతో పాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై చర్చ జరగాలని... విజయవాడలో జరిగే సదస్సు తర్వాత ప్రజల్లోకి వెళ్లి దీనివల్ల జరిగే నష్టంపై వివరిస్తామని వెల్లడించారు. తొలుత జీఎస్టీ రెవెన్యూలో 50 శాతానికే పరిమితం చేశారని థామస్ తప్పుబట్టారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించండి

**దమ్ముంటే నాతో మాట్లాడండి .. మోదీకి ... రాహుల్ సవాల్.!**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరింత దూకుడు ప్రదర్శించారు. 'రాజ్యాంగాన్ని పరిరక్షించండి' అంటూ చేపట్టిన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తూ... మోదీ పాలనపై రాహుల్ మండిపడ్డారు. నరేంద్ర మోదీ తరహా పాలనతో దేశ సామాజిక ఐక్యత దెబ్బతిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల రీత్యా అన్ని రాజ్యాంగ సంస్థలను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా భద్రతను గాలి కొదిలేశారని, దళితుల పరిరక్షణ, పేద ప్రజల సంక్షేమాన్ని మోదీ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. 'ప్రధాని మోదీ పార్లమెంటులో నన్ను ఎదుర్కోలేరు. కనీసం 15 నిమిషాలు డిబేట్‌కు రమ్మని సవాలు చేస్తున్నాను' అని రాహుల్ తీవ్ర స్వరంతో అన్నారు.

**ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఆర్‌ఎస్‌ఎస్‌తో నింపేశారు...**

ప్రజాస్వామ్య వ్యవస్థలనన్నింటినీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్తలతో నింపేశారని, ఈ వ్యవస్థల్లో సంప్రదింపులు, చర్చలు ఉండవని తరువాయి 2లో





# అగ్రిగోల్డు బాధితులకు న్యాయం జరిగేదాకా పోరాడుతాం

## వై.యస్సార్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల



విజయనగరం: అగ్రిగోల్డు బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీఎమ్మెల్సీ మరియు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే అనేక మంది డిపాజిట్ దారులు ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వం మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అగ్రిగోల్డు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలన్నారు.

సోమవారం స్థానిక కలక్టరేట్ వద్ద అగ్రిగోల్డు బాధితులతో కలసి ధర్నా నిర్వహించి , కలక్టరుకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీఎమ్మెల్సీ మరియు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) పాల్గొని మద్దతు తెలిపారు.కార్యక్రమంలో వైయస్సార్ సి.పి. జిల్లా పార్టీ నాయకులు పిళ్ళా విజయకుమార్, పట్టణ అద్యక్షులు ఆశపువేణు,మ్యున్సిపల్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్,జిల్లా యువజన విభాగం అద్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, పార్టీ నాయకులు చందక రమణ, దొంతల రమణ,మారోజు శ్రీను, పిలకా శ్రీను,ముల్లు త్రినాధ్, బొద్దాన అప్పారావు, రంగ, బోడసింగి ఈశ్వరరావు, పతివాడ సత్యనారాయణ,మహంతి గణపతి, రెడ్డి రామ్ము, అల్లు చాణక్య, లెంక అప్పలరాజు, రెడ్డి గురుమూర్తి, ముడిదాం పండు, కె.ఎల్.పురం పండు, తోనంగి జగన్నాధరెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు విజ్ఞాన వీచికలు

## - పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి



విజయనగరం: పుస్తకాలు విజ్ఞాన వీచికలు అని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కె.రాజ శిఖామణి అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించు కుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణశాఖ ఆధ్వర్యంలో పోలీస్ శిక్షణా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పుస్తకాన్ని మించిన స్నేహితులు లేరని, మంచి పుస్తకాలు మనుషుల యొక్క జీవన విధానాన్ని మారుస్తాయని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు మాట్లాడుతూ విద్యార్ధుల జీవితం పుస్తకాలతో ముడిపడి ఉంటే వారి గమ్యం విజయతీరాలకు చేరుతుందని, నైతిక విలువలు పెరుగుతాయని, విలువైన సమయాన్ని వృధాచేయకుండా మంచి పుస్తకాలతో గడపాలని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పోలీస్ శిక్షణా కళాశాల లైబ్రరీ కోసం పుస్తకాలను ప్రిన్సిపల్ శిఖామణికి అందచేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, సర్కిల్ ఇనస్పెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించండి

## లోక్‌సత్తా వినతి



విజయనగరం: విజయనగరం పురపాలక పరిధిలో అనేక సమస్యలపై జిల్లా యంత్రాంగం స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని లోక్‌సత్తా పార్టీ పట్టణశాఖ ప్రతినిధులు అధికారులను కోరారు. సోమవారం గ్రీవెన్సీ సెల్ సందర్భంగా ఉప జిల్లా కలక్టర్ పద్మావతి మున్సిపల్ అధికారులను కలిసి విజయనగరం పట్టణంలో పరిపాలన జుగుతున్న తీరును వివరించారు. ఇప్పటికే పట్టణంలో నీటి ఎద్దడి పెరుగోందని, సక్రమంగా మంచినీరు అందక ప్రజలు అల్లాడిపోతున్నారని, కొన్ని ప్రాంతాల్లో బురద నీరు వస్తోందని పట్టణంలో అనేకచోట్లదుర్గంధపూరితమైన వాతావరణం నెలకుందని అయినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. పట్టణంలో అన్ని వాఉ్డల్లో పందులు, కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయన్నారు. గత ఆదివారం నాగవంశపు వీధి టి.సాయిశరత్ (బాలుడు) పంది తీవ్రంగా గాయపర్చిందని ఇప్పటికీ ఆ బాలుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.చిన్నారావు,టి.రాజారావు, లెంక లక్ష్మణరావు, టి.వెంకటబాబు. ఎల్.గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# ఇ-విధానం తప్పని సరి

## డి.ఆర్ఓ. రాజ్‌కుమార్ ఆదేశం



విజయనగరం: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా ఇ-ఆఫీసు విధానం అమలు చేయాలని డి.ఆర్.ఓ. ఆర్.ఎస్. రాజకుమార్ ఆదేశించారు. సోమవారం కలక్టర్ కార్యలయంలో జరిగిన గ్రీవెన్ సెల్‌లో ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రతీ కార్యలయంలో బయెమెట్రిక్ ఇధానం తప్పనిసరిగా పాటించాలని కోరారు. గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం 160 వినతులు రాగా అందులో వ్యక్తిగత మరుగుదొడ్లు, గిరిజనులకు భూముల మంజూరు, పింఛన్లు, ప్రభుత్వ చెల్లించాల్సిన ఉపాధికి పధకం కూలీల చెల్లింపు తదితర అంశాలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలక్టర్ ఆర్.శ్రీలత, బాల త్రిపుర సుందరి పద్మావతి, డి.ఆర్.డి.ఎ. ,ఏపిడి. సుబ్బారావు, బి.సి. కార్పరేషన్ సంచాలకులు కె. సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా, మెడిటేషన్ శిక్షణకు యోగ్యతా పత్రాలు

## జిల్లా ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి యోగా, మెడిటేషన్ శిక్షణా తరగతులు నిర్వహించినందుకుగాను యోగచైతన్య ధ్యాన మందిరం శిక్షకులైన రవికుమార్‌ను , స్పిరిట్యువల్ ట్యాబ్‌లెట్ సంస్థ శిక్షకుఉరాలు నాగదుర్గను జిల్లా ఎస్పీ జి.పాలరాజు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయలో సన్మానించారు. ప్రోత్సాహక బహుమతులను అందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అట్టాడ వేంకటరమణ, ఏఆర్.డిఎస్పీ ఎ.హనుమంతు, రిజర్వ్ ఇన్ఫక్టర్ శ్రీహరిరావు పాల్గొన్నారు.

# జోన్-2, జోన్-3 లలో పార్కింగ్ స్థలాల గుర్తింపు

- జోన్-2 లో ఆరు చోట్ల పార్కింగ్ స్థలం కేటాయింపు
- జోన్ -3 లో ఐదు చోట్ల పార్కింగ్ స్థలం కేటాయింపు
- టూవీలర్ , 4 వీలర్‌లకు పార్కింగ్ చేసుకొనే అవకాశం
- నగర ప్రజల వాహనాల పార్కింగ్ అవసరాలకు అనుగుణంగా



విశాఖపట్నం : జివియంసి దినదినాభివృద్ధి చెందుతూ, స్మార్ట్ సిటీగా రూపాంతరం చెంది, శరవేగంతో పట్టణీకరణము గావించబడుచున్నందున, నగరపాలక ప్రజల వాహనాల పార్కింగ్ అవసరాలకనుగుణంగా రెండవజోన్ లో ఆరుచోట్ల, మూడవజోన్‌లో 5 చోట్ల పార్కింగ్ ప్రాంతాలుగా గుర్తించి నోటిఫైచేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. టూవీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ స్థలములు గుర్తించి కౌన్సిల్ ఆమోదంతో నోటిఫై చేసినట్లు వివరించారు. రెండవజోన్‌లో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా టూవీలర్, ఫోర్ వీలర్ పార్కింగు కోసం కేటాయించారు. అదేవిధంగా పాండురంగాపురం డౌన్ వద్ద టూవీలర్ పార్కింగ్‌కు, ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ దగ్గరలో టూవీలర్ పార్కింగ్, విండీస్ దగ్గరలో టూవీలర్ పార్కింగ్, వై.యం.సి.ఏ వద్ద టూవీలర్, ఫోర్ వీలర్ పార్కింగ్, డైమండ్ పార్కు సౌత్‌వెస్ట్ కార్నర్ లో ఫోర్ వీలర్ పార్కింగ్ స్థలాలను గుర్తించి నోటిఫై చేసినట్లు వివరించారు. మూడవజోన్‌లో జగదాంబ జంక్షన్ మసీదు ఎదురుగా (దండుబజార్) ఫోర్ వీలర్స్ పార్కింగ్, గోకుల్ పార్కు సీపెరల్ వద్ద టూవీలర్, ఫోర్ వీలర్ పార్కింగ్, కాళీమాత టెంపుల్ ముందు సర్వీస్ రోడ్‌లో టూవీలర్, ఫోర్‌వీలర్ పార్కింగ్, ఆర్.కె.బీచ్ బస్‌స్టాండ్ ఎదురుగా నున్న సర్వీస్ రోడ్‌లో ఫోర్‌వీలర్ పార్కింగ్, మత్స్య దర్శిని ప్రక్కన టూవీలర్ పార్కింగ్ జోన్ గుర్తించి నోటిఫై చేశారు. కావున సదరు స్థలాలను పార్కింగ్ స్థలాలుగా ప్రకటించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి



భీమునిపట్నం : కత్తి పోటుకు గురైన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి ఎస్. ఐ వాసునాయుడు ఇచ్చిన వివరాలు ప్రకారం గురువారం మండలం లోని చేపలుప్పాడలో చెన్నా హరిప్రసాద్ ను కొందరు యువకులు కత్తి తో పొడిచి పారిపోయిన సంఘటన పాఠకులకు విదితమే. కాగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. అయితే ఈ హత్య ఎవరు చేసారని పోలీసులు ఆరా తీయగా హరి ప్రసాద్ గతంలో రౌడీషీటర్ వద్ద ఉండేవాడనీ చెప్పారు. అయితే గత రెండేళ్ల నుంచి చేపలుప్పాడలో ఆటో నడుపుతుండే వాడనీ తెలిపారు. అయితే గతంలో వైరం కారణం గా హరిప్రసాద్ ప్రాణాలు కోల్పోయారు. మృతదేహానికి వైద్యులు పంచనామా చేసి బంధువులు కు అప్పజెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# సీజేఐపై ఉపరాష్ట్రపతి అభిశంసన తీర్మానం

చెందిన ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడుకు నోటీసు అందించిన విషయం తెలిసిందే. అభిశంసన నోటీసుపై కాంగ్రెస్, ఎన్‌సీపీ, సీపీఎం, సీపీఐ, ఎస్పీ, బీఎస్పీ, ముస్లిం లీగ్ సభ్యులు సంతకాలు చేశారు. మొత్తం 71 మంది రాజ్యసభ సభ్యులు సంతకాలు చేసినప్పటికీ వారిలో ఏడుగురు ఇటీవల పదవీ విరమణ పొందారు. దీంతో 64 మంది మాత్రమే సంతకం పెట్టినట్లయింది. మొత్తం ఐదు రకాల దుష్ప్రవర్తన ఆధారంగా ఈ నోటీసు తీసుకొచ్చారు.

దీంతో ఈ నోటీసుపై నిర్ణయం తీసుకునేందుకు వెంకయ్యనాయుడు న్యాయ, రాజ్యాంగ నిపుణులతో సంప్రదింపులు చేశారు. ఇందుకోసం హైదరాబాద్ పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని ఆదివారం సాయంత్రం దిల్లీ వచ్చేశారు. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, న్యాయశాఖ మాజీ కార్యదర్శి పీకే మల్హోత్రా, శాసన వ్యవహారాల మాజీ కార్యదర్శి సంజయ్ సింగ్, ఇతర సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు. రాత్రి పొద్దుపోయేంతవరకు జరిగిన ఈ చర్చల్లో నోటీసును తిరస్కరించాలని న్యాయకోవిదులు సలహా ఇచ్చారు.

ఇదిలా ఉండగా.. ఒక వేళ అభిశంసన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ తిరస్కరిస్తే ఏం చేయాలన్నదానిపై ప్రతిపక్ష పార్టీలు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై వారు సుప్రీంకోర్టు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ఇప్పుడు వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై అభిశంసన నోటీసు తీసుకురావడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం.

సమస్యల పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి... అభిశంసన ఒక్కటే మార్గం కాదు. ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థలో జరిగే తప్పులకు అభిశంసన సమాధానం కాదు.

***- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్***

అభిశంసన తీర్మానం పెట్టడం దుర్దినం. ఒక జడ్జిమెంట్‌పై అభిశంసనకు రావడం మంచి పద్ధతి కాదు. అభిశంసనకు కావాల్సిన సాక్ష్యాధారాలన్నీ పెట్టాల్సి ఉంటుంది. అభశంసన తీసుకురావడం రాజ్యాంగాన్ని కించపరచడమే.

***- సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్***

అభిశంసన తీర్మానం తీసుకురావడం ప్రమాదకరం. ఆత్మహత్యాసదృశ్యం.

***- జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి***

# ఈనెల 30న విశాఖలో వంచన దినం

యథావిధిగా కొనసాగిస్తారని, అయితే నల్లజెండాలు, నల్ల రిబ్బన్లు ధరించి యాత్ర సాగుతుందన్నారు.

***బాబు మళ్లీ దీక్ష వంచన కాదా?***

నాలుగేళ్లుగా ప్రత్యేక హోదా గురించి హేళనగా మాట్లాడి, హోదా గల రాష్ట్రాలు ఏమి అభివృద్ధి సాధించాయని ప్రశ్నించి, హోదా అవసరం లేదని చెప్పి, హోదా అంటే జైల్లో పెడతానని హెచ్చరించిన వ్యక్తి తిరుపతిలో ఈ నెల 30న ప్రత్యేక హోదా కోసం దీక్ష, సభ పెడుతున్నాననడం వంచన కాదా? అని ధర్మాన ప్రశ్నించారు. అసలు రాష్ట్రానికి ఇంత కాలం ప్రత్యేక హోదా రాక పోవడానికి ప్రధాన కారకుడు ముఖ్యమంత్రి చంద్రబాబేనని, రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద ప్రత్యేక హోదా హామీని నీరుగార్చే విధంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు. నాలుగేళ్లుగా ఆయన చెప్పిన మాటల వల్లనే హోదా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతూ వస్తోందన్నారు.

***హోదాను చంద్రబాబు తాకట్టు పెట్టారు...***

విభజన సమయంలో ఏపీకి హక్కుగా లభించిన ప్రత్యేక హోదాను స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టి సాగిలపడిన వ్యక్తి చంద్రబాబు కాదా? అని ధర్మాన నిలదీశారు. హోదా రాకపోవడానికి ప్రధాన కారకుడు చంద్రబాబేనని రాష్ట్ర ప్రజలకు మరోసారి వైఎస్సార్‌సీపీ జ్ఞాపకం చేస్తోందన్నారు. బాధ్యత గలిగిన ప్రతిపక్షంగా హోదా సాధించడం కోసం తమ ఆందోళన కొనసాగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో టీడీపీ రాష్ట్ర ప్రజలను దారుణంగా వంచించిందని, అందులో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నింటికీ భాధ్యత ఉందని అన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని, మోసం చేసిన వారి బండారాన్ని బయట పెడతామన్నారు. నాలుగేళ్లుగా వైఎస్ జగన్ నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతోందని, ఈ విషయంలో చంద్రబాబు ఒక మోసగాడిగా, రాష్ట్రానికి నష్టం చేసిన వ్యక్తిగా మిగిలి పోతారని ధ్వజమెత్తారు.

***మోసంలో భాగమే తిరుపతి దీక్ష, సభ***

ఈ నెల 30వ తేదీన చంద్రబాబు తిరుపతిలో తలపెట్టిన దీక్ష మరో మోసం, మరో వంచన అని ధర్మాన అభివర్ణించారు. నాలుగేళ్లుగా ప్రత్యేక హోదా విషయంలో నీరుగార్చే విధంగా మాట్లాడిన చంద్రబాబు.. ప్రజల ఆగ్రహం నుంచి తప్పించుకోవడానికి చేస్తున్న మాయలో భాగమే తిరుపతి దీక్ష అన్నారు. ఆయన ఎత్తులు తాము సాగనివ్వబోమన్నారు. ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీనే ఉత్తమమని చంద్రబాబు వాదించారని, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీని అసెంబ్లీలో కూడా చంద్రబాబు ఆమోదించారని అన్నారు.

నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రయోజనాలకు పూర్తి భిన్నంగా మాట్లాడిన చంద్రబాబును ఇపుడు ప్రజలెవ్వరూ నమ్మడం లేదన్నారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ హోదాపై చంద్రబాబు చేస్తున్న మోసపూరిత విధానాలకు, హామీనిక అమలు చేయని ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము వంచన దినాన్ని పాటిస్తున్నామని పేర్కొన్నారు.

# దేశంలోనే అద్భుతమైన నిర్మాణం

ప్రభుత్వం కూడా పోలవరం ప్రాజెక్టుకు అడ్డుపుల్ల వేస్తోందని.. నిధులు సక్రమంగా విడుదల చేయడం లేదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పోలవరం పూర్తి చేసి తీరుతామన్నారు.

***తప్పుడు ప్రచారం చేసిన వారి గుండెల్లో నిద్ర పోవాలి***

ప్రాజెక్టును సందర్శించిన ప్రతి ఒక్కరూ మరో వందమందితో చెప్పాలని, ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు ఇచ్చారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన రైతులతో మాట్లాడిన సీఎం మీడియాతో మాట్లాడుతూ.. పోలవరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారికి బుద్ధి చెప్పాలన్నారు. ఒక్కొక్కరు పది మందికి చెబుతారా? లేక వందిమందికి చెబుతారా? అన్నది వారి ఇష్టమని, ఈ ప్రాజెక్టు గురించి కథలు.. కథలుగా చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. పోలవరం గురించి మీటింగ్‌లు పెట్టి చెప్పాలని సీఎం పిలుపు ఇచ్చారు. ఒక మంచి పనిని వంద, వెయ్యి మందికి చెప్పగలిగితే మంచిని ప్రొత్సహించినట్టు అవుతుందని ఆయన అన్నారు. మంచి పనిని చెడుగా చిత్రీకరించి, ఆ మంచిని జరగనీయకుండా చేసే వారిపట్ల గుండెల్లో నిద్రపోవాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

# వెంకయ్య నిర్ణయంపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

కాదు. ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు నేను సైతం ఎలాంటి తొందరపాటు చూపించను' అని సిబాల్ అన్నారు. ప్రాథమిక దశలోనే అభిశంసన తీర్మానాన్ని తోసిపుచ్చడం దేశ చరిత్రలో ఎప్పుడూ చూడలేదని ఆయన అన్నారు. జడ్జీల కొలీజియంతో వెంకయ్యనాయుడు సంప్రదించి ఉండాల్సిందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

# 27న తెరాస ప్లీనరీ

ఎన్నికలకు ముందు జరిగే ఈ ప్లీనరీ అత్యంత కీలకమైందన్నారు. సుమారు 13వేల మంది ప్రతినిధులు హాజరు కానున్నారని కేటీఆర్ చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దేశ ప్రజలకు విడమరిచి చెప్పే విధంగా ఈ ప్లీనరీ జరగబోతుందన్నారు. గతంలో లోగా నాణ్యమైన మంచి వంటకాలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఎనిమిది భోజన శాలలు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రతినిధులందరికీ అంబలి, చల్లా, మంచినీరు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఈసారి శుక్రవారం ప్లీనరీ జరగనుండటంతో ముస్లిం సోదరులందరికీ నమాజ్ చేసుకొనేందుకు వీలుగా సమావేశ ప్రాంగణంలోనే ప్రత్యేకంగా స్థలం కేటాయించినట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గం నుంచి 100 మంది ప్రతినిధులు వస్తారని అంచనా వేస్తున్నట్టు కేటీఆర్ వివరించారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించండి

రాహుల్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పవిత్రతను రాహుల్ గుర్తు చేస్తూ, ప్రతి సంస్థ రాజ్యాంగం ప్రసాదించనవేనని, రాజ్యాంగాన్ని బల పరచేందుకు గత ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలన్నింటికీ బీజేపీ ఉద్దేశపూర్వకంగా గండికొడుతోందని రాహుల్ విమర్శించారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవ పోరాట సమితి!?

వరుస ట్వీట్లు పెడుతున్నారు. తన తల్లిని దూషించిన వారు రహస్యంగా క్షమాపణలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్‌లో నోటికొచ్చినట్లు తిట్టారు. ప్రైవేట్‌గా క్షమాపణలు చెబుతున్నారు. ఇలాంటివి నా దగ్గర కుదరవు. గత ఆరు నెలలుగా నన్ను, నా తల్లిని, అభిమానులను, అనుచరులను నోటికొచ్చినట్లు తిట్టారు. ఇంతటి నీచ బుద్ధి ఉన్న మీరు ఇప్పుడు రహస్యంగా క్షమాపణలు చెప్తారా? మనల్ని, మన తల్లుల్ని, ఆడపడుచులన్ని తిట్టే పేపర్లు ఎందుకు చదవాలి? వాళ్ల టీవీలు ఎందుకు చూడాలి? జర్నలిజం విలువలతో ఉన్న ఛానెల్స్, పత్రికలకు మద్దతిస్తాం. త్వరలోనే తెలుగు చిత్ర పరిశ్రమ ఆడపడుచుల ఆత్మగౌరవ పోరాట సమితి ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతోంది. వీరికి జనసేన వీరమహిళ విభాగం అండగా ఉంటుంది అని పేర్కొన్నారు పవన్.

# ప్రపంచ శాంతి కొరకు భారతదేశ యాత్ర

## ఆకర్షిస్తున్న ప్రవచనాలు.. హాజరైన ముఖ్య అతిధులు



విశాఖపట్నం: జైన్ ఆచార్య మహాశ్రవణ అహింస యాత్రను మూడు దేశాల ద్వారా 19 రాష్ట్రాలలో, సుమారు 42000 కిలోమీటర్లు నిర్వహించుచున్నారు . దీనిలో భాగముగా మే 2వ తేదీన ఆంధ్ర రాష్ట్రములో ప్రవేచించడం జరిగింది. 16 విశాఖపట్నం చేరుకోవడం జరిగింది . మే 25 వరకు ఆళ్వార్ దాస్ గ్రౌండ్స్ నందు ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్ధనను మరియు ప్రవచనములు నిర్వహించడం జరుగుతుంది. విశాఖపట్నం లోని జైనులు ఆళ్వార్ దాస్ గ్రౌండ్స్‌లో తమ జైన్ ఆచార్యల ప్రసంగాలు మరియు పూజలలో పాల్గొనటం అంతో అదృష్టంగా భావించుచున్నారు. ఈ జన్మలో ఈ అవకాశం కలగడం తమ అదృష్టంగా భావించు చున్నారు .

మంగళవారం 7వ రోజు జైన్ ఆచార్య మహాశ్రవణ్ గారు అహింస యాత్రలో భాగంగా ఎంవీపీ ఆళ్వార్ దాస్ గ్రౌండ్స్ నందు ప్రవచనం చేయడం జరిగింది. జైన్ ఆచార్య మహాశ్రవణ్ ప్రవచనంలో సజ్జనులు , వారి యెక్క లక్షణాలు గురించి భక్తులకు వివరించారు . అబద్ధము ఆడ వద్దు , దొంగతనము చేయరాదు అని వీటి ద్వారా సజ్జనులు అవుతారని తెలిపినారు . ఉన్నతమైన వారు అను పదమునకు అర్ధం వివరించుచు ఉన్నతమైనవారు అనగా సంపన్నులు కాదు మంచి లక్షణములు కలిగి అబద్ధము , దొంగతనము చేయనివారు . అబద్ధము , దొంగతనము చేయనివారు ఎప్పుడు ఉన్నతమైన వారు అవుతారు.

ఉదయం ప్రవచన సమయములో వెలగ పూడి . రామ కృష్ణ బాబు, ఆళ్వార్ దాస్ గ్రౌండ్స్‌కు వచ్చి జైన్ ఆచార్య మహాశ్రవణ్ గారి దర్శనం చేసుకొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాదుతూ తన నియోజక వర్గములో ఇంత పెద్ద కార్యక్రమము నిర్వహించడం తమ అదృష్టముగా భావించు చున్నామని తెలిపారు . విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం . భావాని భాస్కర్ ప్రవచన కార్యక్రమములో పాల్గొని జైన్ ఆచార మహాశ్రవణ్ దర్శనం చేలుకొన్నారు.

మంగళవారం ఛైర్పర్సన్ నేషనల్ బి,సి. కమిషన్ మరియు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఏపీ వీ. ఈశ్వరయ్య కాలేజీ కి వచ్చి జైన్ ఆచార్య మహాశ్రవణ్‌ను దర్శించి అహింస యాత్ర ముఖ్య ఉద్దేశం గురించి తెలుసుకున్నారు . వారు మాట్లాడుతూ ఈ యాత్ర చేయడం ద్వారా దేశములోని ఎంతో మంది యువత మంచి మార్గములో చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉంచుటకు ఉపయోగ పడుతుంది అని తెలిపినారు. ఇంత పెద్ద కార్యక్రమము విశాఖపట్నం నందు నిర్వహించుచున్న కమిటీ వారిని అభినందిచారు . ఈ అవకాశం లభించిన విశాఖపట్నం వాసులు అదృష్టవంతులు అని తెలిపినారు .

విశాఖపట్నం కమిటీ తరుపున కమిటీ ప్రెసిడెంట్ త్రిలోక్ చాంద్ హిరావత్ వెలగ పూడి . రామ కృష్ణ బాబును . లాలం . భావానిభాస్కర్‌ను మరియు ఈశ్వరయ్యను శాలువతో సత్కరించినారు .

24న ఆచార్య మహా స్రవన్ 57వ జన్మోత్సవ వేడుకలు సందర్భముగా పెద్ద యెత్తున ఏర్పాట్లు చేయుచున్నారు . ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రత్యేక రైలులో భక్తులు వచ్చుచున్నారు . వీరి కొరకు ప్రతేక్య ఏర్పాట్లు చేయుచున్నారు

# అర్హులైన పేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలి

భీమునిపట్నం : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ విశాఖ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబూరావు మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమంలో ఇళ్ళస్థలాలు కోసం అనేకమంది ధరఖాస్తులు పెట్టారని అన్నారు. ఈ ధరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయంలో గుట్టలుగా పేరుకుపోయిన పట్టించుకొనేవారె లేరని అన్నారు.అనంతరం అర్హులైన వారికి ఇళ్ళస్థలాలు, పక్కా ఇళ్ళు మంజూరు చేయాలని, పేదల స్వాధీనం లో ఉన్న ఇళ్ళస్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని,పేదలకు ఉచితంగా విద్య,వైద్యం కాకుండా వారికి రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలని జన్మభూమి కమిటీ లను రద్దు చేయాలని,ప్రభుత్వం ఆమోదించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు లను అమలు చేయాలని తదితర డిమాండ్ లతో వినతిపత్రం భీమిలి తహశీల్దార్ గంగాధర్ కు సమర్పించారు.

# ఘణంగా ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



భీమునిపట్నం : స్థానిక కిటిన్ పేట వద్ద నూతనంగా నిర్మించిన ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈ నెల 24 నుంచి 29 వరకూ స్వామివారి విగ్రహ,ద్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవాలు సందర్బంగా, ఈ రోజు భీమిలి పురవీదులలో స్వామివారి విగ్రహాలను చిన్నబజార్ ,పెద్దబజార్, బ్రాహ్మణ వీధి , నూకాలమ్మ గుడి వీధి, మెయిన్ రోడ్ ల లో తప్పేడు గుళ్ళు, కోలాటాలతో మొదలగు నేల వేషాలతో స్వామి వారి ఊరెగింపు ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్ట్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, సింహాచలం విశ్రాంతి పురోహితులు మోర్తా సీతారామచార్యులు. వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కలిగొట్ల. శ్రీరామచంద్రమూర్తి , మూర్తి వుసిరికల. తాతాజీ , కలిగొట్ల .బానోజిరావు , కలిగొట్ల .శ్రీనివాసరావు ,ఎస్.మాదవశాస్త్రి నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మెన్ కాసరపు.నాగరాజు, గంటా.నూకరాజు, భక్తులు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 167 ఫిర్యాదులు



విశాఖపట్నం :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 167 ఫిర్యాదులు అందాయి. అదనపుకమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 167 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 56 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 14 , నాలుగవ జోన్‌కు సంబంధించి 9, ఐదవ జోన్‌కు సంబంధించి 77, ఆరవ జోన్‌కు సంబంధించి 11 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 36, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 15, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 37, యుసిడి విభాగానికి సంబంధించి 16, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, జివియంసి ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 35, ఇతరులకు సంబంధించి 26 పిర్యాదులు అందాయి.

# అసీఫా పై జరిగిన లైంగిక దాడికి నిరసనగా కొవ్వొత్తుల దర్శన



భీమునిపట్నం : అసీఫాపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్,ఉత్తరాంధ్ర ఆర్ఎంపి గ్రామీణ వైద్యల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమిలి బీచ్ లో,తగరపువలస లలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ పరిషత్ అధికార ప్రతినిధి గంటా సురేంద్రబాబు మాట్లాడుతూ అసీఫా పై దాడి చేసిన దోషలను వెంటనే శిక్షించాలని తెలిపారు. ఇకపై స్త్రీలపై దాడులు జరగాలంటే భయపడే విధంగా శిక్షలు అమలు చేయాలని అన్నారు. ఆర్ఎంపి జోనల్ నాయకులు జంగం జోషి మాట్లాడుతూ గతంలో స్త్రీలను గౌరవం గా చూసేవారనీ ఇప్పడీ మహిళల పట్ల కొందరు అమానుషంగా ఉన్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వెంపాడ అప్పలకారు రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఓ ఎస్.విలేజ్ లో పిల్లలకు దంత వైద్య శిబిరం

భీమునిపట్నం : స్థానిక ఎస్.ఓ.ఎస్. విలేజ్ లో ఫ్రెండ్స్ అసోసియేషన్ అఫ్ భీమిలి, హాసిని డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో డాక్టర్ కాళ్ళ. లావణ్య సుమారు ఎనభై మంది చిన్న పిల్లలకు దంత వైద్య శిబిరం నిర్వహించచారు . వాళ్ళకి టూత్ పేస్ట్ లు మౌత్ ఫ్రెష్ టానిక్ లు అందజేసారు. ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్.ఓ ఎస్. ప్రతినిధులు వై.కమలాకర్, ఆనంద్ లు పాల్గొన్నారు.

# గీతంలో ప్రపంచ పుస్తక దినోత్సవం



విశాఖపట్నం : ప్రపంచ పుస్తక మరియు కాపీ రైట్ దినోత్సవ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ లో సోమవారం ఏర్పాటైన పుస్తక ప్రదర్శనను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గ్రంధాలయాధికారిణి డాక్టర్ నాగరత్నామణి వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ సమాచార సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నప్పటికీ పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసాన్ని తీర్చిదిద్దటానికి దోహదపడుతోందన్నారు. విద్యార్ధులు పాఠ్య పుస్తకాలనే కాక చారిత్రక, సామాజిక నేపథ్యంతో ఉన్న ఇతర గ్రంధాలను సైతం అధ్యయనం చేయాలని సూచించారు. పరిశోధకులు, పుస్తక రచనను చేపట్టే అధ్యాపకులు విధిగా వాటికి కాపీరైట్‌ను పొందాలని సూచించారు. పుస్తక రచన సహితం మేధోహక్కులు పొందే వస్తుందని అన్నారు. గ్రంధాలయాధికారిని డాక్టర్ కె.నాగరత్నామణి మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలోని గ్రంథాలయంలో 2.20 లక్షల ముద్రితా గ్రంథాలు, 31 లక్షల ఈ-గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్ధులలో గ్రంథ పఠనాన్ని పెంచడానికి బెస్ట్ లైబ్రరీ యూజర్ అవార్డు వంటివి అందిస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ ముద్రణా సంస్థలు స్ప్రింగర్, థామ్‌సన్, రాయల్ సొసైటి ఆఫ్ కెమిస్ట్రీ, రూట్‌లెడ్జ్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ప్రెస్, వరల్డ్ సైంటిఫిక్ లకు చెందిన గ్రంథాలు ప్రదర్శనలో ఉంచామని తెలిపారు. ఖురాన్, బైబిల్, మహా భారతం వంటి గ్రంథాలు సైతం ప్రదర్శనగా ఉంచినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విద్యార్ధులు, పరిశోధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 25 న విళంబి వైశాఖి శ్రీనివాసమ్

**- చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యవంలో పద్మావతీ పరిణయమ్ - బీచ్ రోడ్ ఏపీఐఐసీ మైదానంలో ఒకే వేదిక పై 11 వేంకటేశ్వర కళ్యాణాలు**

**కార్యక్రమ నిర్వహణ ను పరిశీలించిన పోలీసు విభాగం**



విశాఖపట్నం : అపర రామానుజులు త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 25 వ తేదీన విశాఖ సాగర తీరంలోని ఏపీ ఐఐసీ మైదానంలో విళంబి వైశాఖ శ్రీనివాసమ్ పేరిట శ్రీవేంకటేశ్వర వైభవాన్ని నిర్వహించనున్నారు. విశాఖ నగర పరిసరాల్లోని 11 వేంకటేశ్వర స్వామి ఆలయాల నుంచి తీసుకువచ్చిన ఉఉత్సవ విగ్రహాలకు ఒకే వేదిక పై కళ్యాణం జరుపనున్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను నగర పోలీసు విభాగం తరపున ఏసీపీ నర్సింహ మూర్తి పర్యవేక్షించారు. జీయర్ స్వామి నిర్వహించే ఈ కార్యక్రమ వివరాలను, పాల్గొనబోయే ప్రముఖుల వివరాలను, వేదిక ఏర్పాట్లు, భక్తులు, సందర్శకుల సీటింగ్, భక్తుల వాహనాల పార్కింగ్, తదితర విషయాలను నిర్వహక కమిటీ ప్రతినిధి రెడ్డి తదితరులు వివరించారు. ఉదయం నుంచి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, సాయంత్రం 4 గంటల నుంచి తిరువీధి ఉత్సవం, 5.30 గంటల నుంచి వేదిక వద్ద సామూహిక శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణ అనంతరం 6 గంటల నుంచి శ్రీ వేంకటేశ్వర కళ్యాణం జరుగుతాయన్నారు.

**కార్యక్రమ ప్రత్యేకత :** శ్రీవిళంబి నామ సంవత్సరానికి ఎన్నో ఆధ్యాత్మిక, చారిత్రిక ప్రత్యేకతలు ఉన్నాయి. దశరథనందనునిగా ఈ భూమిపై ఆవిర్భవించి, ప్రజా రంజక పాలన చేసిన శ్రీరామ చంద్రుడు అవతరించిన సంవత్సరం శ్రీవిళంబి. అదే విధంగా కలియుగ ప్రత్యక్ష దైవంగా కోట్లాది మంది హిందూ సంప్రదాయ పరులు భావించి, ఆరాధించే శ్రీవేంకటేశ్వరుడు పద్మావతి ని పరిణయం చేసుకున్న రోజు శ్రీ విళంబి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి. అరవై సంవత్సరాలకు ఒక్క సారి మాత్రమే వచ్చే అరుదైన అవకాశం ఈ ఏడాది 25 వ తేదీన లభించనున్నది. ఈ సంవత్సర లభించిన అరుదైన అదే శుభ ముహుర్తంలో శ్రీవేంకటేశ్వరునికి కళ్యాణ మహెూత్సవాన్ని జరుపుకోవాలని జీయర్ స్వామి సంకల్పించారు.

**విశాఖనే ఎంచుకోడానికి కారణం:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తదుపరి అభివృద్ధి చెందడానికి అన్ని సదుపాయాలూ ఉన్న ఏకైక నగరం విశాఖపట్నం నగరం. ఈ ప్రాంతంలో అరుదైన సాగర తీరం, ఆధ్యాత్మిక పరిసరాలతో నిండి ఉండడంతో పాటు, వాణిజ్య నగరంగా ఎదుగుతున్న తరుణంలో ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా, త్వరితగతిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి అనే సంకల్పంతో జీయర్ స్వామి ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్టు తెలుస్తోంది. జీయర్ స్వామి కి చెందిన వేద విద్యా పరిశోధన సంస్థ ( వారిజ ) విశాఖ సాగర తీరంలోనే ఉండడంతో. వారి ఆధ్వర్యవంలోనే ఈ అద్భుతమైన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# అపార్ట్‌మెంట్‌వాసులు తడి-పొడి చెత్తకు వేర్వేరుగా డబ్బాలు వినియోగించాలి

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం :- అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్తకు వేర్వేరుగా డబ్బాలు వినియోగించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా సోమవారం మూడవ జోన్ రామనగర్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్లలో తడి-పొడి చెత్తకు వేరువేరుగా డబ్బాలలో నిల్వ ఉంచి పారిశుధ్య కార్మికులకు అందజేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా మంది అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్తకు వేరువేరుగా డబ్బాలు వినియోగించడంలేనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపార్ట్‌మెంట్‌వాసులను, కాపలాదారులను చైతన్యవంతం చేయడం ద్వారా స్వచ్ఛతకు దోహదపడేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఇంటింటి నుండి చెత్త సేకరణ కూడా సక్రమంగా జరగడం లేదని అభిప్రాయపడ్డారు. అధికారులు, ప్రజారోగ్య సిబ్బంది ప్రజలను స్వచ్ఛ విశాఖలో భాగస్వాములుగా చేయాలని కోరారు. విడివిడిగా తడి-పొడి చెత్తను వేర్వేరు డబ్బాలలో ఇవ్వకపోతే చెత్త సేకరణ నిలిపి వేయాలని, అవసరమైతే జరిమాన విధించాలని పేర్కొన్నారు. చెత్త సేకరణ పట్ల రిలాక్స్ అవ్వొద్దని హితవు పలికారు. అందరి భాగస్వామ్యంతో దేశంలోనే ఉత్తమ స్దానం పొందిన విశాఖ నగరపాలక సంస్థ అదేస్దానాన్ని లేదా మరింత ఉత్తమ స్దానం పొందేవరకు శ్రమించాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలక్ష్యం వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ బి.చిట్టి బాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, టి.పి.ఓ వెంకటెశ్వరరావు, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు

గాజువాక: సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ఇది చట్టరీత్యా నేరమని మల్కాపురం ట్రాఫిక్ ఎస్సై ట్రినాధ్ వాహనదారులను హెచ్చరించారు. సోమవారం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి సింథియా కూడలిలో 29వ జాతీయ రహదారుల భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీనుంచి 30వ తేదీ వరకు రోడ్డు సేఫ్టీ-సేవ్ లైవ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని, మద్యం సేవించి నడపరాదని, అతివేగం ప్రమాదాలకు కారణమని దీనిని వాహనదారులు గుర్తించి ప్రమాదాలకు లోనుకాకుండా ఉండాలని హెచ్చరించారు. వాహనదారుడు అజాగ్రత్తవలన తన ప్రాణంతో పాటు ఆయన కుటుంబం వీదిన పడే అవకాశం ఉందని వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరిం చాలని, లేని యెడల చట్టరీత్యా శిక్షలు, జరిమానాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నీరుగారిన కేసు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మక్కా మసీదు బాంబు పేలుళ్ల కేసు నీరుగారిపోయింది. దర్యాప్తు అధికారులు నిందితులుగా పేర్కొన్న వారంతా సరైన సాక్ష్యాధారాలు లేక నిర్దోషులుగా విడుదలయ్యారు. నిందితులు నేరం చేసినట్లుగా నిరూపించటంలో ప్రాసిక్యూషన్ విఫలమైంద ని, ఏ ఒక్క అభియోగానికీ ఆధారాలు చూపడంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సఫలం కాలేకపోయిందని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి పేర్కొనటం గమనార్హం. పది మంది నిందితులు, పదకొండేండ్ల దర్యాప్తు ఫలితం ఎట్టకేలకు శూన్యంగా మిగులటం మన దర్యాప్తు వ్యవస్థ డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తున్నది. 2007లో జరిగిన మక్కామసీదు బాంబు పేలుడు కేసు ఈ సుదీర్ఘ కాలంలో మూడు దర్యాప్తు సంస్థల చేతులు మారింది. చివరికి దేశంలోనే అత్యున్నత విచారణ సంస్థ ఎన్ఐఏ చేతిలో పడి కూడా నేరస్థులెవరో తేలలేదు. ఇటువంటి ఉదంతా ల మూలంగా ప్రాసిక్యూషన్, దర్యాప్తుసంస్థల పనితీరుపై విశ్వాసం సన్నగిల్లే పరిస్థితులు ఏర్పడటం ప్రమాదకర పరిణామం. సమాజంలో విభిన్న సామాజికవర్గాల మధ్య ఐక్యత, భద్రతల కు సంబంధించిన విషయాలుగా ముందుకువచ్చినప్పుడు ఆయా ఘటనల్లో నేరం రుజువై దోషులను శిక్షించే పరిస్థితులు లేకపోవటమనేది దేశ సమగ్రతకే భంగకరంగా భావించాలి. 2007 మే 18న మక్కామసీదులో ప్రార్థనలు ముగించుకొని తిరిగివెళ్లే సమయంలో మధ్యా హ్నం1.25 గంటలకు పేలుళ్లు జరిగాయి. పేలుళ్లలో తొమ్మిది మంది చనిపోగా, 58 మంది గాయపడ్డారు. మసీదులో, అందులో ప్రార్థన సమయంలో పేలుడు సంభవించటంతో సున్నితమైన అంశంగా తయారై పోలీసుల పనితీరుకు సవాలుగా మారింది. ఈ క్రమంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసే క్రమంలో మొదట పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదసంస్థ హర్కతుల్ జిహాద్ అల్ ఇస్లామీ (హుజీ)ని అనుమానించి దాని నేత బిలాల్ అలియాస్ షాహిద్‌ను నిందితునిగా ప్రకటించారు. ఆ క్రమంలో హుజీతో సంబంధాలున్నాయనే నెపంతో వందలాది మంది యువకులను అరెస్టుచేసి విచారణ పేరుతో నిర్బంధించా రు. 38 మందిపై కేసుపెట్టారు. మరో 180 మంది పై కుట్రకేసు పెట్టారు. అయినా పేలుడు మూలాలను కనుగొనలేకపోవటంతో పోలీసుల అత్యుత్సాహంపై విమర్శలు తలెత్తాయి. దీంతో దర్యాప్తు పోలీసుల నుంచి ప్రత్యేక దర్యాప్తు బృందాని(సిట్)కి, ఆ తర్వాత సీబీఐకి బదిలీ అయ్యింది. సరిగ్గా ఆ సమయంలోనే 2008 అక్టోబర్‌లో మహారాష్ట్ర మాలేగావ్ పేలుడు కేసులో యాంటీ టెర్రరిస్టు స్కాడ్ (ఏటీఎస్) హిందూ తీవ్రవాద అభినవ్ భారత్ సంస్థకు చెందిన సాధ్వీ ప్రజ్ఞాసింగ్, శ్రీకాంత్ పురోహిత్‌లను అరెస్టుచేసింది. వీరిని విచారించే క్రమంలో రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా పేలుడు బాధ్యులైన దేవేంద్రగుప్త, లోకేశ్‌శర్మ, రామచంద్ర, సందీప్‌ల పేర్లు బయటకువచ్చాయి. 2010 ఏప్రిల్‌లో రాజస్థాన్‌లో దేవేంద్రగుప్త, లోకేశ్ శర్మలను అరెస్టుచేసి విచారించే క్రమంలో మక్కామసీదు పేలుళ్లకు పాల్పడింది కూడా తామేనని వారు చెప్పటంతో ఒక్కసారిగా పేలుళ్ల కుట్రలో హిందూ ఉగ్రవాద సంస్థల పాత్ర వెలుగుచూసింది. ఆ క్రమంలోనే అసిమానంద పేరుకూడా తెరమీదికి వచ్చింది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో మారుపేరుతో ఉన్న అసిమానందను అరెస్టు చేసి విచారించే క్రమంలో అజ్మీర్ దర్గా కేసుతో పాటు సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుడుకు పాల్పడింది కూడా అసిమానందనే అని తేలింది. ఢిల్లీనుంచి పాకిస్థాన్ లాహోర్ వెళ్తున్న సంఝౌతా పేలుళ్లలో 68 మంది చనిపోగా ఎక్కువ మంది పాకిస్థానీయులు ఉండటం గమనార్హం. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు, ఆలస్యంగానైనా ఒకదాని తర్వాత ఒకటిగా పేలుళ్లకు పాల్పడిన కుట్రదారుల ఆనుపానులు దొరికాయని అనుకున్నాం. జాతీయ దర్యాప్తు సంస్థ ప్రతిష్ఠాత్మకంగా దర్యాప్తు చేపట్టి దేశంలో వివిధ ప్రాంతాల్లో పేలుళ్లకు పాల్పడి మనుషుల ప్రాణాలు తీయటమే కాదు, దేశ సమగ్రతకు ముప్పు కలిగించేవిధంగా దుశ్చర్యలకు పాల్పడింది ఎవరో తేల్చింది. మక్కామసీదు, మాలేగావ్, అజ్మీర్ దర్గా, సంఝౌతా ఎక్స్ ప్రెస్ పేలుళ్ల నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్టుచేసి చట్టం ముందు ఉంచింది. ఈ క్రమంలో రాజకీయంగా దేశంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్రంలో ప్రభుత్వాలు మారాయి. హిందూ మెజారిటీ వాదాన్ని తలకెత్తుకున్న బీజేపీ అధికారం చేపట్టింది. దీంతో వివిధ కేసుల్లో దర్యాప్తు కొనసాగిం చి నిందితులను గుర్తించటం దాకా సాగిన ఎన్ఐఏ కృషి, నిందితులను కోర్టులో దోషులుగా నిరూపించే సాక్ష్యాధారాలను సేకరించటంలో విఫలం కావటం ఆశ్చర్యకరం. మక్కామసీదు కేసునే చూస్తే 226 మంది సాక్షుల్లో 64 మంది మాట మార్చారు.

## నీటి ఎద్దడి నివారణకు 14వ ఆర్థిక సంఘం నిధులు

రోలుగుంట : ఈ వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం పంచాయతీల నుంచి 14వ ఆర్థిక సంఘం నుంచి అవసరం మేర నిధులు కేటాయించాలని పంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సూచించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. బోరు మెకానిక్‌లతో ఎక్కడ బోరు మరమ్మత్తుకు గురైందని కార్యాలయానికి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రమణతో నీటి పథకాల పనితీరుపై ప్రత్యేక దృష్టిసారించి ఎకప్పటికప్పుడు సమస్యను తనకు తెలియజేస్తే సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రధానంగా పంచాయతీలో బోర్లు, నీటి పథకాల మైనర్ రిపేర్లకు సంబంధించి 14వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసి వినియోగించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

## వేగం కన్నా ప్రాణం మిన్న

### ఏఎస్పీ అరీఫ్ హఫీజ్

నర్సీపట్నం : రోడ్డు ప్రయాణాలలో వేగం కన్నా ప్రాణం ఎంతో విలువైందని ప్రతి ఒక్కరూ గుర్తించి వాహనం నడపాలని నర్సీపట్నం ఏఎస్పీ అరీఫ్ హఫీజ్ ఉద్బోధించారు. సోమవారం పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన 29వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సభలో ఆయన మాట్లాడుతూ 'సురక్షిత రోడ్డు ప్రయాణం- జీవితానికి రక్ష' అనే నినాదంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వాహన చోదకులు రహదారి నిబంధనలను పాటించడమే కాకుండా సమయనం, బుద్ధి కుశలతతో వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. హెల్మెట్లు, సీటు బెల్టు తప్పక ధరించాలని, మద్యం సేవించి నడుప రాదని వీటి మూలంగా నేరం కంటే మీ ప్రాణాలకే ముప్పు ఉంటుందని గ్రహించాలన్నారు. తాము పూర్తి అవగాహనతో ఉండటమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు మాట్లాడుతూ వాహనాలు నడపడం లో డ్రైవర్ల ఆలోచనా దృక్పథంలో సానుకూల మార్పు రావాలన్నారు. నిబంధనలు చట్టాలు ఉన్నప్పటికీ వ్యక్తులకు నిర్లక్ష్యం, తెంపరితనం ఉంటే వారితోపాటు ఎందరికో ప్రమాదమని గుర్తించాలన్నారు. తమ చేతిలో కొంతమంది ప్రాణాలు ఉన్న విషయాన్ని డ్రైవర్లు మరువరాదన్నారు. రోడ్డుపై ప్రమాదంలో ఉన్న వారిని గుర్తించినప్పుడు తక్షణం వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. 2016లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి పోలీసుల నిబంధనలు ఉండవని, ఆసుపత్రిలో ప్రమాదం వివరాలు, మీ వ్యక్తిగత వివరాలు తెలియజేయనవసరం లేదని, ఎటువంటి వైద్య రుసుములు చెల్లించనవసరం లేదని కోర్టుకు రానవసరం లేదని చెప్పారు. అంతేకాకుండా భగవంతుని ఆశీస్సులు ఉంటాయన్నారు. హెల్మెట్ పట్టుకోకుండా తలకు పెట్టుకోవాలన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ వేగాన్ని నియంత్రించుకోవాలని, సమయపాలన పాటించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎల్లప్పుడూ వాహనాన్ని మన ఆధీనంలో ఉంచుకోవాలని సూచించారు. అవసరమైనప్పుడు హ్యాండ్ బ్రేకును తప్పక వాడాలన్నారు. కంటిచూపు నిశితంగా ఉంచుకుంటే బ్రేకుల ను వాడటం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సింహాద్రి నాయుడు, రేవతమ్మ, కోటేశ్వర రావు, రుద్రశేఖర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, లారీ, ఆటో యూనియన్ల డ్రైవర్లు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు

కొయ్యూరు : ఏళ్ల తరబడి చేసిన పనులకు బిల్లులు చెల్లించని పిఆర్ ఇంజనీర్‌శాఖ అధికారులు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కాకుండా మండలాల వారికి కాంట్రాక్టర్‌తో నూతన పనులు చేయించడం సరికాదని మండల కాంట్రాక్టర్ సంఘం సభ్యులు తెలిపారు. మండలంలోని శింగవరం జెడ్‌పి గెస్ట్‌హౌస్‌లో మండలానికి చెందిన కాంట్రాక్టర్ వారా నూకరాజు, మేడిబోయిన సత్తిబాబు, నేమాని సత్యనారాయణ, రాంబాబు తదితరులు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం టన్ను ఇసుక రూ.1000, గ్రాంట్ కేటాయిస్తూ క్వాలిటీ కంట్రోల్ విభాగ పరిశీలన సమయంలో టన్ను రూ.2500 ఇసుక వాడమని చూసించడం విడ్డూరమన్నారు.

సంవత్సరాల తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో తాము బిల్లులు చెల్లించకలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తొలిసారిగా మండలంలో కాంట్రాక్టర్ సంఘం ఏర్పాటు అయింది. దీనికి అధ్యక్షులుగా వారా నూకరాజు, ఉపాధ్యక్షులుగా మేడిబోయిన సత్యనారాయణ, సెక్రటరీగా అనిశెట్టి చిరంజీవి, కోశాధికారిగా శివరామరాజు ఎన్నికయ్యారు.

## ప్రత్యేక హోదా సాధనకై టిడిపి సైకిల్ ర్యాలీ ...

చోడవరం : రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనే ధ్యేయంగా సి.ఎం. చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అహర్నిశలూ శ్రమిస్తోందని అనకాపల్లి ఎం.పి. అవంతి శ్రీనివాసరావు తెలియజేసారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో సోమవారం తెలుగుయువత చేపట్టిన సైకిల్ ర్యాలీను ఎం.పి. ప్రారంభించారు. ప్రత్యేక హోదా-ఆంధ్రుల హక్కు నినాదంతో పట్టణంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే, ఎం.పి.లు పాల్గొన్నారు. కొత్తూరు జంక్షను టి.డి.పి. కార్యాలయం నుండి కాంప్లెక్సు మీదుగా గాంధీగ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర వారు సైకిల్ యాత్ర చేపట్టారు. అనంతరం ఎం.పి.అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్, విభజన హామీలు, ప్రత్యేక హోదా సాధించేవరకు టిడిపి పోరాటం ఆగదని స్పష్టం చేసారు. రోజుకో మాట మారుస్తున్న బిజెపి సర్కారు పాలనలో ప్రజలు విసిగి వేసారని, రానున్న రోజుల్లో బిజెపి పతనం ఖాయమన్నారు. భారతీయుల ఆరాధ్య దైవమైన తిరుపతి వెంకన్న సాక్షిగా 5 కోట్ల ఆంధ్రులకు ప్రత్యేక హోదాపై ప్రధాని నరేంద్ర మోది ఇచ్చిన స్పష్టమైన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆంధ్రుల మనోభావాల్ని కించపరచే విధంగా ప్రత్యేక హోదాపై మాట మార్చుతున్న భారతీయ జనతా పార్టీ కులాల్ని, మతాల్ని రెచ్చగొడుతోందన్నారు. ప్రత్యేక హోదాతో రాష్ట్రానికి రాయితీలు లభిస్తే, భారీ, మధ్యతరహా పరిశ్రమలు అనేకం వస్తాయని, దీంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. భవిష్యత్తు తరాలు బాగుపడాలంటే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం జెడ్పీటిసి కనిశెట్టి మత్స్యరాజు, మాజీ ఎం.పి.పి గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, పలు గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా చెరకు నాట్లు

రావికమతం: మండలంలో చెరకు నాట్లు జోరుగా సాగుతున్నాయి. రైతులు తమ పంట పొలాల్లో చెరకు దవ్వనాటే పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బోర్లు, బావులు, చెరువులుతదితర సాగునీటి వనరుల ఉన్న చోట రైతులు చెరకు నాట్లు వేయిస్తున్నారు. ఇటీవల అకాల వర్షాలు కురవడంతో భూములు పదునుదేరాయి. దీంతో రైతులు తమ పంట పొలాల్లో దుక్కులు దున్నించి సిద్ధం చేశారు. రావికమతం, చినపాచిల, మేడివాడ, గర్నికం, గుమ్మళ్లపాడు, కేబిజెపి అగ్రహారం, కవగుంట, మట్టవానిపాలెం, మరుపాక, పొన్నవోలు, దాసరయ్యపాలెం, గుడ్డిప, గొంప, కొత్తకోట, దొండపూడి, టి.అర్జాపురం గ్రామాల్లో రైతులు చెరకును విస్తారంగా సాగు చేయడానికి సిద్ధమయ్యారు.

## కవి సమయం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఛైత్ర ; తిథి : నవమి మ.1.39; ఆశ్లేష సా.5.12; ఉ.వ.6.42ల 8.12; తె.వ.4.31ల 6.01.

మంగళవారం 24-04-2018

a **మేషం** : స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధిక మైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. b **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తల దూర్చకండి. C **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరు లతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. d **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. e **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. f **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అను కూలిస్తాయి. ప్రయాణాలు అను కూలిస్తాయి. g **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కాన వస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. ప్రేమాను బంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. h **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవు తారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. i **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పు లు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. j **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రిమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫ లితాలు పొందుతారు. ఖర్చులు అధిక మవు తాయి. k **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మంద కొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోస పోయే ఆస్కారం కలదు. L **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

## భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

### సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## లోక్ అదాలత్‌లో 163 కేసుల పరిష్కారం

యలమంచిలి రూరల్ : యలమంచిలి కోర్టుల సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 163 కేసులను పరిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి విశ్వనాథం, ఇతర జడ్జిల సమక్షంలో మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఈ కేసులు పరిష్కరించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కక్షిదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు ఉన్నారు.

# ప్రత్యేక హోదా సాధనే టీడీపీ ధ్యేయం

### నమ్మించి మోసం చేసిన కేంద్ర పెద్దలు

### ప్రజలు చెబుతారు.. మతతత్వ పార్టీలు బిజెపి, వైకాపాలు

### విశాఖ అర్బన్ టిడిపి యూత్ సెక్రటరీ కార్తీక్ కుట్టా



విశాఖ సిటీ : ఆంధ్రుల హక్కైన ప్రత్యేక హెూదా సాధన కొరకై టిడిపి ప్రభత్వం కృషి చేస్తోందని, హెూదా సాధనలో ప్రాణ త్యాగానికైనా సిద్ధమని విశాఖ అర్బన్ టిడిపి యూత్ సెక్రటరీ కార్తీక్ కుట్టా తెలియజేశారు. సోమవారం స్థానికంగా కంచరపాలెం ఓల్డ్ ఐటిఐ జంక్షన్‌లో మర్రిపాలెం ప్రాంతాలలో కుట్టా యువసేన సభ్యులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ కుట్టా మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల ఆశాధ్యేయమైన ప్రత్యేక హెూదా కోసమే తామంతా రోడ్లపైకి వస్తున్నామని, కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకుంటామని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్య సాధనమైన ప్రత్యేక హెూదాను కల్పిస్తామని, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాకు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర పెద్దలు వారి వారి రాజకీయ స్వలాభాలకోసం అధికారం చేపట్టాక నమ్మించి మోసం చేశారని కార్తీక్ కుట్టా ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పెద్దల మాటలను నమ్మి వారికి సహాయ సహకారాలందించిన తెలుగుదేశం పార్టీని బిజెపి వారు నిందలు వేయడం, తెలుగుదేశం పార్టీని ప్రాంతీయ పార్టీగా ముద్రవేసి తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర, కేంద్రాలలో జరుగుతున్న పరిస్థితులను ఆంధ్ర ప్రజలు అవగాహన చేసుకుంటున్నారని, సరియైన సమయంలో మతతత్వ పార్టీలైన బిజెపి, వైకాపాలకు బుద్ధి చెబుతారని కార్తీక్ కుట్టా అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్తీక్ కుట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



అనకాపల్లి : కశింకోట మండలంలోని అచ్యుతాపురం, ఎన్‌జీపాలెం, ఏనుగుతుని, జంప పాలెం గ్రామాల్లో సోమవారం అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, సైకిల్ యాత్ర చేపట్టారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నుండి ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి 15 కిలోమీటర్లుకు పైగా పలు గ్రామాల్లో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు, పార్టీ కార్యకర్తలు, సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పీలా గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఎన్ని సమస్యలు ఉన్నా వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో ఉన్న రైతులకు తెలుగుదేశ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చెరుకు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయడంలో చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. సైకిళ్లకు, తెలుగు దేశంపార్టీ జెండాలు కట్టి, యాత్ర నిర్వహించ డంతో అంతా పసుపు మయంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, మళ్లసురేంద్ర, కశింకోట మండలానికి చెందిన శిదిరెడ్డి శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీ, తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ప్రారంభించిన ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి



భద్రతా వారోత్సవాలను ప్రారంభించిన ఎస్ఐ ప్రభాకరరెడ్డి

సబ్బవరం: రోడ్డు భద్రత మన అందరూ బాధ్యతగా తీసుకుని భద్రత కూడిన ప్రయాణం తప్పనిసరిగా పాటించాలని సబ్బవరం ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో 29వ జాతీయ భద్రతా వారోత్సవాలు ఈనెల 23వతేదీ నుంచి 29వతేదీ వరకు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం సబ్బవరం ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాసరాజు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వాహనం నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారి భద్రతపై దృష్టి సారించాయి. నిబంధనలు కఠిన తరం చేశాయన్నారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనువాసరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా తప్పనిసరిగా పాటించాలన్నారు. మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వడం నేరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, భద్రత నియమాలు పాటించకుండా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆర్.ఆర్,నర్సింగ్‌రావు, విఆర్ఓ సంఘ అధ్యక్షుడు ఎస్.త్రినాధ రామదాసు, రామకోటి, పోలీస్ సిబ్బంది, చిరంజీవి, పాలవెల్లి రాము, కోటేశ్వరరావు, రమేష్, వివేకానంద సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు.

## పత్యేక హోదా సాధించే వరకు ఉద్యమం అగదు

### రెండవరోజు సైకిల్‌యాత్రలో ఎమ్మెల్యే బండారు



పరవాడ : ప్రత్యేక హోదా సాధించే వరకు ఉద్యమంఅగదునిస్దానిక శాసన సభ్యులు బండారుసత్యనారాయణమూర్తిఅన్నారు.రెండోరోజుసైకిల్ యాత్రను వెన్నెలపాలెం, కలపాక,బోనంగి,గొర్లివానిపాలెం గ్రామాలలో జరిగే సైకిల్ యాత్రను అదివారము పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ. ఈ నెల 29 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.

హోదా ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ సర్కార్ హామీ అమలు చేయకుండా 5 కోట్ల ఆంధ్రులను మోసం చేశారాన్నారు. చంద్రబాబు చేపట్టిన ధర్మ దీక్షతో దేశం మొత్తం ఎపి గురించే చర్చ జరుగుతోందని తెలిపారు.ఈ యాత్రలో పెందుర్తి నియోజకవర్గ ఇన్ చార్జి బండారు అప్పలనాయుడు ,పరవాడ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు,పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఎఫ్ సి ఐ మెంబర్ పైల సన్యాసి రాజు, గొర్లివానిపాలెం ఎంపిటిసి సభ్యులుగొర్లిశ్రీనువాస్ ,మండల తెలుగుదేశం పార్టి అద్యాక్షులు బోండా సన్నిదేముడు, మండల టిడిపిప్రదాన కార్యదర్శి పైలరామచంద్రరావు, తెలుగు యువత అద్యక్షులుగొర్లిగోపి, వియ్యపుచిన్న ,మండలంలోని సర్పంచ్ ,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అసిఫాపై జరిగిన దాడిన ఖండిస్తూ పరవాడలో నిరసన





పరవాడ: చిన్నారి అసిఫాపై జరిగిన పైసాచిక దాడిని ఖండిస్తూ పరవాడలో జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి గెడ్డం ఉమా గారి ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలను, అఘాయిత్యాలను, అసాంఘిక చర్యలపై అవగాహన కల్పిస్తూ పరవాడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ బాలురు మరియు బాలికల ఉన్నత పాఠశాలల పిల్లలు మరియు యువకులు కలిసి ర్యాలీగా రోడ్డు మీదకు వచ్చి ప్లకార్డులతోనూ నినాదాలతోనూ తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసిఫాకు జరిగిన అన్యాయం మహిళా లోకానికి జరిగిన అన్యాయంగా అందరూ భావించాలని, ఈ సంఘటనతో మానవత్వం మరోసారి మంటగలిసిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు మీనమేశాలు లెక్కించుకుండా తక్షణమే నిందితులకు అతి భయంకరంగ, బహిరంగంగా ఉరి శిక్షను అమలు పరచాలని, అలా జరిగిననాడే తప్పు చేయడానికి కూడా భయపడతారని డిమాండ్ చేస్తూ అలా చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తదనంతరం స్వీయ రక్షణ మరియు మానవతా విలువాలు ఆడవారి పట్ల వ్యవహరించే తీరు అను పలు అంశాలపైన అవగాహన కల్పించి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఆకతాయిల నుండి కలిగే ఇబ్బందుల గురించి వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌ఎస్పి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వెన్నెల సన్యాసిరావు , జిల్లా వైఎస్ఆర్‌సి యువజన విభాగ కార్యదర్శి పైల నరేష్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ పైల హరీష్ , పైల వనజా ,ఐద్వా మండల కన్వీనర్ పి మాణిక్యం , ఉపాధ్యాయులు మరియు యువతియువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రహదారి భద్రతావారోత్సవాలు

### - ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ - బైక్‌ర్యాలీతో అవగాహన



అనకాపల్లి : పట్టణంలో సోమవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నెహ్రుచౌక్ జజంక్షన్‌లో ఈ వారోత్సవాలను జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ప్రారంభించారు. ముందుగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా పట్టణ ప్రజలకు రహదారి భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం నెహ్రుచౌక్ జంక్షన్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఖచ్చితంగా దరించాలన్నారు. ఎవరు నిబంధనలు ఉల్లఘించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతీ జంక్షన్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే జాతీయ రహదారుల్లో తెల్లవారు జామున 2 గంటల నుండి 4 గంటల వరకు వాహనాలను ఆపి వారిని అప్రమత్తం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తామన్నారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని కోరారు. అలాగే ఆర్డీవో సూర్యకళ మాట్లాడుతూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణకు భద్రతావారోత్సవాలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. మరింత విస్తృతంగా ప్రజలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. కర పత్రాల ద్వారా ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని సూచించారు.

డిఎస్పీ వెంకటరమణ, అనకాపల్లి సిఐ మురళీరావు, ఉమెన్స్ డిఎస్పీ పాపారావు, అనకాపల్లి సర్కిల్‌కు చెందిన ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ ఉమెన్స్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఎస్పీకి పలక ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పలక రవి మెమోంటో ఇచ్చి సత్కరించారు.

## శ్రీవిద్య హరిప్రసాద్ కాలేజి విద్యార్థుల ప్రతిభ



నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీవిద్య హరిప్రసాద్ జూనియర్ కళాశాలలో ప్రతిభ సాధించిన విద్యార్థులను సోమవారం కరస్పాండెంట్ లగుడు హరిప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్.జోగారావు అభినందించారు. నర్సీపట్నం కాలేజి పరిధిలోని బైపిసిలోని సీనియర్ ఇంటర్‌లో యు.లలిత మహేశ్వరి (962/1000) ఎంపిసిలో జి.దేవి(946/1000), ఎన్.మణిసూర్య (945/ 1000), సిఇసిలోని ఎ.హైమాలత (806/1000), కె.గౌరిశారద (792/1000), జూనియర్ ఇంటర్‌లోని ఎంపిసిలోని కె.నాగదేవి(9.83/10), పి.రమ్య(9.17/10), కె.రమ్య(9.0/10), బైపిసిలో ఎన్.లక్ష్మి సాయిలలిత(883/10), ఎ.సరళ(8.83/10), సిఇసిలోని ఎస్.సతీష్ (8.6/10) కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరిని కళాశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.నూకరాజు, వై.సందీప్, ఎ.శివప్రసాద్ పాల్గొన్నారు.

## భీమిలి సన్ స్కూల్‌లో పేద విద్యార్దులకు రాయతీ

భీమునిపట్నం : స్థానిక కిటిన్ పేట లో లయన్స్ క్లబ్ అఫ్ భీమిలి గ్రేటర్ ఆద్వర్యం లో సన్ స్కూల్ వద్ద నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్దులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షకు సుమారు నాలుగు వందలమంది విద్యార్దులు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధి ,సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాగా చదువు తున్న పేద విద్యార్దులకు తన పాటశాలలో ఫీజు లో యాబై శాతం రాయతీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# మీ కోసం ( ప్రజావాణి 290 దరఖాస్తులు)



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 290 దరఖాస్తులు వచ్చాయి. జెసి-2 డా.సిరి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ గోవిందరాజులు, ఎస్‌డిసి ప్రమీలా గాంధీ, మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**డయల్ యువర్ కలెక్టర్‌కు 15 ఫోన్ కాల్స్**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 15 ఫోన్‌కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. జాయింట్ కలెక్టర్-2 డా.సిరి ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులను వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.345 /2017**

BETWEEN:
M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,
Gopalapatnam Branch,Visakhapatnam ...Disputant
AND
Sri.V.V.A.L.N.Narayana &Others ...Opponents

**OP1:** Voleti Venkata Appala Lakshmi Narasimha Narayana, S/o.Bhatti Venkata Ramana Murthy, Hindu, Aged 52 years, R/o.D.No.50-87-10, Madhuranagar, Opp:Durga Ganapathi Temple, Seethampeta, Akkayyapalem, Visakha atnam.
**OP2:** Voleti Lalitha Kumari,W/o.Venkata Appala Lakshmi Narasimha Narayana,Hindu,Aged 52 years, R/o.D.No.50-87-10, Madhuranagar, Opp:Durga Ganapathi Temple, Seetham eta, Akkayyapalem,Visakha atnam.
**OP4:** Bajjinki Sunil,S/o.Tata rao,Hindu,Aged 30 years, R/o.Qtr.No.Arudra-II,Meghadripeta Colony, Visakhapatnam.
**OP6:** Arapalli Kamal Ramakrishna, S/o.Uma Maheswara Rao, Hindu, Aged 43 years, R/o. D.No.16-23-18, Dayal Nagar, Gajuwaka, Visakhapatnam.

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subs quent interest and costs,and the Honourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **14-05-2018 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :14-05-2018**

**Sri.A.VENKATESWARA RAO,**
**&Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM.**
**EP 129/2016 OS 40/2016**

**Between:**
**KARRI SUNDARAYYA ...Decree Holder**
**And**
**VOBBILISETTY RAJA SEKHAR ...Judgment Debtor**
**TO**
**SOLE JUDGEMENT DEBTOR**
**VOBBILISETTY RAJA SEKHAR**
**S/O.SATYANARAYANA**
**DOOR NO.23-9-27, SRIRAM PUBLIC SCHOOL,**
**VAKKALANKAVARI VEEDHI**
**NEAR KASPA HIGH SCHOOL ROAD,**
**VIZIANAGARAM**

**Hg 16-07-2018**

పైన ఉదహరించిన Execution Petition లో శ్రీ కోర్టు వారు సదరు Sole Judgement debtor కి (21వ ఆర్డరు 64వవిధి) Sale Notice ను ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను అందుకొనక బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నాడు. సదరు వాయిదా **తే: 16-07-2018**కి అయి వున్నది.

సదరు Sole judgement debtor పైన ఉదహరించిన వాయిదా తేదీకి స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై Execution Petition విషయములు జరిపించుకొనివలసినది. అట్లు జరిపించుకొననిచో సదరు E.P విషయములు సదరు JDR కు పరోక్షమున విచారించి తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

**Badukonda Neeladri Rao**
**Advocate**
**Vizianagaram.**
**Cell No:9849851086**

# సత్యదేవుని కళ్యాణోత్సవాలకు సర్వం సిద్ధం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 25 వ తేదీ నుండి ప్రారంభించనున్న కళ్యాణోత్సవాలకు పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఈవో ఎమ్ జితేంద్ర సమక్షంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కళ్యాణాలకు సంబంధమైన విషయాలను వెల్లడించారు. 26వ తేదీ రాత్రి 9 గంటలకు జరిగే కళ్యాణాన్ని భక్తులందరూ తిలకించేలా ప్రత్యేక వేదిక సెట్టింగ్ నిర్మిస్తున్నట్లు ఈవో జితేంద్ర తెలియజేసారు. ఈ నెల 25వ తేదీ నుండి మే నెల1వ తేదీ వరకు జరిగే కళ్యాణోత్సవాలకు సుమారు రూ.40 లక్షలు కేటాయించామన్నారు.

అదేవిధంగా స్వామివారి కళ్యా ణాన్ని తిలకించే భక్తులకు అందించే ముత్యాల తలంబ్రాలు, ప్రసాదాన్ని 4 కౌంటర్లలో అందిస్తామన్నారు. అలాగే శ్రీ పుష్పయాగ మహోత్సవాన్ని మహిళలు తిలకించేందుకు వీలుగా నూతన కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసామన్నారు. వన విహార మహోత్సవం కొండ దిగువన నర్సరీ గార్డెన్స్‌కు మార్చినట్లు తెలిపారు. కళ్యాణం రోజున కొండ దిగువ నుండి కొండపైకి ఉచిత బస్సును నడుపుతున్నట్లు తెలియజేసారు. కొండ దిగువున జరుగు ఉత్సవాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రాకపోకలను బైపాస్ రోడ్డు గుండా సాగనంపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎసి ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, ఏఈవో వైయస్ఆర్ మూర్తి, సూపరింటెండెంట్ బలువు. సత్య శ్రీనివాస్, అత్తి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్రపండుగగా గుర్తించడం పట్ల హర్షం

అమలాపురం : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయడం పై తూ..గో..జిల్లా ఆర్యవైశ్యసంఘం అమలాపురం శాఖ హర్షం వ్యక్తంచేసింది. ఈసందర్భంగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావును, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణ బాబులను జిల్లా ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షుడు కంచర్ల మాణిఖ్యలరావు సూచన మేరకు ఆర్యవైశ్యమహాసభ కార్యవర్గ సభ్యులు కలిసి శాలువా కప్పి సూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తూ..గొ.. జిల్లా ఆర్యవైశ్యమహాసభ ఉపాధ్యక్షుడు వరదా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగినప్పటికీ త్యాగమూర్తుల త్యాగాలను ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు గుర్తుంచు కోనేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర పంగుడగా గుర్తించడం చాలా హర్షించదగ్గవిషయమని అన్నారు.రాష్ట్రంలోని ఆర్యవైశ్యలందరికీ ఇది శుభవార్త అని సూరి బాబు అన్నారు.

ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గ్రంది సతీష్,నంబూరి సత్యనారా యణ, సుగ్గ ప్రసాద్,పచ్చిగోళ్ళ సోమరాజు, శ్రీఖాకోళపు వీరబాబు, మోటమూరి కుమార్, పచ్చిగోళ్ళ రాజా, కె.వి.మావుళ్లయ్య, తదితరలు పాల్గొన్నారు.

# ఆక్రమణలో దళితవాడ బోదులు ..చెరువులు గోడనిర్మాణం తొలగించాలి కలెక్టరేట్ వద్ద ధర్నా



కాకినాడ : దళితులను బెదిరించి దళిత వాడ బోదులను...చెర్వులను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని ఉప్పలగుప్తం మండలం సరిపల్లి గ్రామం దళితులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్‌దళ్ ప్రధాన కార్యదర్శి కలవల కృష్ణమూర్తి( గాంధీ) మాట్లాడుతూ దళిత వాడను ఆనుకొని పోరంబోకు భూములు, బోదులు మరియు చెర్వులు ఉండేవని వాటిని అగ్రకులానికి చెందినవారు (చెర్వులను) ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు బోదిని కూడా కప్పివేసి ఆక్రమించి, గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ బోదిని ఆధారం చేసుకొని సుమారు 32 కుటుంబాలకు జీవిస్తూ వారి అవసరాలకు ఈ బోది నీటిని వాడుకోవడం జరుగుతుందన్నారు. దళితుల నిత్యావసరాలకు ఉపయోగపడే బోదులను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తక్షణం గోడనిర్మాణాన్ని ఆపివేయానలన్నారు. దళితులకు న్యాయం జరిగేవరకు సమతా సైనిక్ దళ్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి న్యాయం చేయాలని గాంధీ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాతపూడి శ్రీను, సిహెచ్ సంజీవ్‌కుమార్ గ్రామస్తు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి



పెద్దాపురం : సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మునిసిపల్ పార్కు నుండి మన ఊరు -మన బడి కార్యక్రమ మున్సిపల్ చైర్మన్ రాజు సూరిబాబు రాజు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలి మునిసిపల్ కార్యాలయం వెనుకగల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి హెూంమంత్రి చినరాజప్ప ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల విద్యకు అనే పథకాలను ప్రవేశపెట్టి అమలుచేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పట్టణాభివృద్ధికి పలు సంక్షేమపథకాలు అమలుచేయబడునని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమీషనర్ శేషాద్రి కురుపూరిరాజు, రండి సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ రాంబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిలయన్స్ పరిశ్రమను సందర్శించిన విద్యార్థులు

యానాం : తాళ్లరేవు మండలంలోని గాడిమొగలో గల రిలయన్స్ చమురుశుద్ధి పరిశ్రమను గిరియంపేటకు చెందిన ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు సందర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.త్రిమూర్తులు తెలిపారు. విజ్ఞాన యాత్రలో భాగంగా 9వ తరగతి విద్యార్థులను ఈ పర్యటకు తీసుకువెళ్ళినట్లు తెలిపారు. కృష్ణా, గోదారి బేసిన్ నుంచి సహజవాయువు, ఇతర ఉత్పతులు పైపులైను ద్వారా బయటకు ఎలా వస్తాయనే అంశంపై రిలయన్స్ సంస్థకు చెందిన విఆర్ఒ రమణారావు వివరించారు. పాఠశాల ప్రతినిధులు పి. జయరామయ్య, డి. శశికాంత్‌వర్మ, కె. సుబ్రమణ్యేశ్వరరావు, కె. భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఐక్యతతో సాగాలి

తాళ్లరేవు: 2019 ఎన్నికలలో విజయమే లక్షంప్ర్యంగా వైకాపా కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. తాళ్లరేవు అంబేద్కర్ భవన్‌లో జరిగిన పార్టీమండల సమావేశానికి ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొన్నాడ మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తానన్నారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడానికి కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల నూతన కన్వీనర్‌గా సీతారాంపురానికి చెందిన సాదా గోవింద కుమార్‌ను కార్యకర్తలు, నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, పి. చిట్టిబాబు, కె. బాల మునికుమారి, జి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్కౌటు గైడుల ప్రకృతి పరిశీలనాయాత్ర



గాజువాక: సాయినగర్‌లోని స్వామి విధ్యానికేతన్ హైస్కూల్ యాజమాన్యం ఆద్వర్యంలో స్కౌటు గైడుల విద్యార్థులు ప్రకృతి పరిశీలనాయాత్రలో పాల్గొన్నారు. ద్వితీయ సోపాన్ పాఠ్యాంశమైన ప్రకృతి పరిశీలన కొరకు విజయనగరం జిల్లా నెలమర్ల సమీపమున గల రామతీర్థాలకు వెళ్ళారు. ఈ సంధర్భంగా హైస్కూల్ ప్రిన్సిపల్ పాలూరు లక్ష్మణస్వామి మాట్లాడుతూ ప్రకృతి పరిశీలనాయాత్రలో భాగంగా విజయనగరంలోని రామతీర్థాలు, అక్కడనుంచి పూల్‌భాగ్ వద్దగల రీజనల్ ట్రైనింగ్ కాంపింగ్ సెంటర్ 'భారత స్కౌట్స్ అండ్ గైడ్స్' వద్దకు చేరుకొని అటవీ సంపదను పరిశీలించామాని అన్నారు. వివిధ రకాలైన ఔషద మొక్కల పనితీరును గురించి తెలుసుకున్నట్లు తెలిపారు. వాటి ఆకుల నమూనాలను సేకరించినట్లు తెలిపారు. అంతే కాకుండా శిభిరం టెంట్ నిర్మాణం గురించి విద్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. అనంతరం పాఠశాలకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రతీ ఏడాది స్కౌట్స్ గైడ్స్‌లకు శిక్షణలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లను స్కౌట్స్‌అండ్ గైడ్స్‌లో శిక్షణ ఇచ్చేవిధంగా చొరవ చూపాలని సూచించారు. ఈ యాత్రలో కరస్పాండెంట్ శ్రీమతి పాలూరిదేవి, స్కౌట్స్ జిల్లా శిక్షణాధికారి ఎస్.వి.రమణరావు, ఉపాద్యాయులు పద్మ, లక్ష్మి, శ్రీదేవి, భవాని, స్వర్ణకుమారి, స్కౌట్ విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముట్టడి

పెద్దాపురం : మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు, మహిళలు ఈ ధర్నా, ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీఎస్టీ అట్రసిటీ చట్టం బలహీన పడే విధంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని దళితులకు రక్షణ కలిగించాలని కోరారు. దేశవ్యాప్తంగా దళితులలో నెలకొన్న భయ, ఆందోళనలు, అభద్రతాభావం ప్రభుత్వం గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఏనుగపల్లి కృష్ణ, కుంచేరగు, కె. రవీంద్ర, ధారా సురేష్ నేతలు హరిబాబు, కుంచేజగన్, వల్లపురమణ, బోని ప్రతాప్ చిరంజీవి, పి. కొండ, విక్రమ్, రాజు, అచ్చిబాబు, రత్నరాజు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ జానపద నృత్య శిక్షణ 26 నుంచి



విశాఖపట్నం : ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్కూల్ ఆఫ్ థాయేటర్ ఆర్ట్స్, విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు బంగ్లాదేశ్ జానపద నృత్యంలో బాలలకు శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ అధ్యక్షుడు, కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజ్ పట్నాయక్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ శిక్షణా తరగతులకు జిల్లాలోని నృత్యకళాకారులు మాత్రమే అర్హులన్నారు. ఏదైనా నృత్య కళలో ప్రవేశం ఉన్నవారికే ఈ తరగతులకు అనుమతించి వారికి బంగ్లాదేశ్ నృత్యాంశాలు నేర్పించడం జరుగుతుందన్నారు. బహుభాషా నృత్య ప్రదర్శనల్లో తెలుగురాష్ట్రాల్లోనే ఏకైక సంస్థగా గుర్తింపుపొందిన స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఈ ఏడాది జిల్లాలో బాలనృత్య కళాకారులు ఓ ప్రత్యేక జానపద నృత్యాన్ని నేర్చుకునే అవకాశాన్ని కల్గిస్తున్నదన్నారు. గతంలో నేపాలీ జానపద నృత్యంతోపాటు కథక్, మణిపురి, మోహినియట్టం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కొల్‌కతా రవీంద్ర భారతి యూనివర్సిటీకి చెందిన ప్రియంకా సర్కార్, అంతర్జాతీయ జానపద నృత్య దర్శకుడు మొఫెసల్ హాసన్ శిక్షణ ఇస్తారు. ఆసక్తిగల జిల్లాలోని పదహారేళ్ళ లోపు బాల నృత్య కళాకారులు 25వ తేదీలోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి పేర్లునమోదుచేసుకోవాలి శిక్షణ పొందిన కళాకారులకు ప్రసంశాపత్రాలను అందజేయడం జరుగుతు

## పరవాడ వైసిపి పార్టికార్యలయంలో బూత్ కమిటి సమావేశం



పరవాడ: పరవాడ వైసిపి పార్టికార్యలయంలో సోమవారము బూత్ కమిటితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి నియోజకవర్గ ఇనచార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గోని మాట్లడారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రతిఒక్కరూ పార్టి కోసము కష్టించి పనిచేయాలని అన్నారు. రానున్న రాజ్యం జగన్ అన్న రాజ్యమని ఈ సందర్భంగా అయన అన్నారు. అనంతరము కన్నూరు గ్రామినికి చెందిన కొంతమంది యువకులు వైసిపి తీర్ధం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు, పరవాడ ఎంపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు, వార్డు అద్యక్షులు బొట్టా సన్యాశిరావు, ఇల్లపు ప్రసాద్ వైసిపి యూత్ అద్యక్షులు పెదిశెట్టిశేఖర్, పైల అప్పల నాయుడు, వెన్నెల సన్యాశిరావు, పైల హరేష్, గెడ్డం ఉమ మరియు అదిక సంఖ్యలో నాయకులు తధితర్లు పోల్గోన్నారు.

# గవర్నర్‌వలనే సంక్షేమ పథకాల అమలుకు అడ్డంకి

యానాం : పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథాకల అమలకు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి అడుగడుగునా అడ్డుతగలడంవల్లనే అటంకం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి వి. నారాయణసామి ధ్వజమెత్తారు. ఉచిత బియ్యం పథకానికి ఈ యేడాది రూ. 180 కోట్లు కేటాయిస్తు లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతికి ఫైల్ పంపితే ఆమె కేవలం రూ. 20 కోట్ల ఖర్చుకు అనుమతి ఇచ్చారని తమకు ఉచిత బియ్యం కావాలి తప్ప నగదు వద్దని స్వయంగా ప్రజలు చెప్పినా బియ్యం పథకం నిమిత్తం నగదును లబ్ధిదారుల ఖాతాలకు జమచేస్తామంటున్నారని సిఎం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు అడుగుడగునా అడంకులు కల్గిస్తు పథకాలు జాప్యంచేయడం ద్వారా చెడ్డపేరు తావడానికి కిరణ్‌బేడి ప్రయత్నిస్తున్నారన్నారు. మరో ఆరునెలలు ఓపికపడితే మంచి మార్పులు రాగవలని సిఎం ఆశాబావం వ్యక్తంచేశారు. సిఎం ఆరోపణలపె గవర్నర్ స్పందిస్తున సంక్షేమ పథకాలు లోపరహితంగా నిజమైన లబ్ధిదారులకు అందించాలన్నదే తన సంకల్పమని దీనివలన ఎవరైనాఇబ్బంది పడుతుంటూ వాటికి వేరే కారణాలు ఉండవచ్చని అన్నారు.

# అంగన్‌వాడీల ఐసిడిఎస్ ముట్టడి



కాకినాడ : అంగన్‌వాడీల సమస్యలును పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడలోని స్రీ-శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముట్టడి జరిగింది.సమస్యల పరిష్కారం కొరకు గత మూడు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టిన అంగన్‌వాడీలు సోమవారం రాష్ట్ర పిలుపులో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘ గౌరవాధ్యక్షురాలు జి.బేబిరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు బయోమెట్రిక్ వేయాలని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేసారు. అంగన్‌వాడీ సెంటర్లకు కూడా ప్రభుత్వ పాఠశాలల సమయాన్ని అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లు ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా ఉన్నాయని బయోమెట్రిక్ వేయాలంటే అంగన్‌వాడీలకు అదనపు శ్రమ, ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కనీస వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోనే బయోమెట్రిక్ పెట్టాలన్నారు. అలాగే ఒంటిపూట సెలవులు ఇవ్వాలన్నారు. కనీస వవేతనం రూ.18 వేలు పదవీ వి.రమణ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎం.వీర లక్ష్మి, కార్యదర్శి ఎస్‌కె.ఫాతిమా బీబీ,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో అంగన్ వాడీలు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడిటేషన్ల అవకతవకలపై విచారణ జరపాలి



కాకినాడ: 2018-19 సంవత్సరానికి సంబంధించి మీడియా అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎకడా సరైన విధి విధానాలు పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్లు అక్రిడిటేషన్లు కేటేయించడమే నిదర్శనంగా కనిపిస్తుంది. పేపర్‌కుగానీ, ఎలక్ట్రానిక్ మీడియాలకు గానీ ఒక ప్రాతిపదికన కాకుండా అనర్హులకు అక్రిడిటేషన్లు అందినట్లు తెలుస్తుంది. కమిటీ సభ్యులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలకు పూర్తిస్థాయిలో మేలుచేకూర్చుకొని మిగతా పత్రికల వారికి అన్యాయంచేయడం గమనార్హం. సమాచార శాఖ అధికారులు మాట్లాడుతున్న తీరు జర్నలిస్టులకు బిచ్చమేసినట్లు మాట్లాడుతున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బయటకు చెప్పినదానికి విడుదలచేసిన సమాచారానికి ఎక్కడా పొంతన కుదరటంలేదు. అక్రిడిటేషన్ కమిటీ మూడు సార్లు సమావేశాలుజరిపిన తరువాత ఆమోదించడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అందచేత అక్రిడిటేషన్ లిస్టుపై ఉన్న విమర్శలను దృష్టిలో పెట్టుకొని ఈ మొత్తంపై విచారణ జరపాలని, నిజంగా పాత్రికేయు వృత్తిలో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతూ నిజమైన జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టవలసిన బాధ్యత అధికారులై ఉంది.

# విశ్వశాంతి వీచిక .. విజయనగరం వేదిక

(ఈ నెల 26,27వ తేదీల్లో హజరత్ ఖాదర్‌వలి బాబా వారి గంధోత్సవ సందర్భంగా....).

రచన: ఎం.విజయ భాస్కర్

గమనానికి..గమ్యానికి మధ్య సయోధ్య కుదిర్చే సాహవంతుల సంతకం... మహనీయుల జననం. వారు సద్గురువు రూపంలో నిలువెత్తు మానవతా మూర్తులై పరిఢవిల్లి జగతిని ధర్మాచరణ వైపు శాంతి సౌభాగ్యాల వైపు నడిపించేందుకు ప్రజలను పాలించే రాజు లేదా నాయకుడు దైవాంశసంభూతులని వేదాలు కూడా ఘోషిస్తున్నాయి. అలాగే కష్టాలు... అవరోధాలూ కూడా వారికి ఉంటాయి.. వాటిని నిబ్బరంగా ఎదుర్కొనే సాహసం ఉంటుంది. అదే వారికి తెలియయని గురుకృప. "ఆచార్యవాన్ పురుషావేద" ఉపనిషత్. గురువులేని వాడికి ఆత్మరహస్యం బోధపడదు. దారిని చూపించి తీరానికి చేర్చే దివ్యమైన నావ గురుపాదమే. గురువు పాదాలను సేవించటమంటే సత్యాన్ని సేవించడం. గురువును సేవించటం పాత ఆచారంకాదు. ఏ నాటికి పాతబడని ఆచారం. గురువు వ్యక్తి కాదు ఒక మహాశక్తి.

అందుకే శ్రీకృష్ణుడుసందీపుడుని, శ్రీరాముడు..వశిష్టుడిని, మొదలుకొని శ్రీసాయిబాబా హజరత్ వారీస్ ఆలిషాని, హజరత్ తాజుద్దీన్‌బాబా(ర.అ) హజరత్ దావూద్ మక్కిచిష్టి (సాగర్)(ర.అ) వారిని, శ్రీరామకృష్ణ పరమహంస, సద్గురు తోతాపురివారిని, అందరూ గురువునే సేవించాలని చెప్పారు. అచరించి చూపారు. గురుపరంపర, సద్గురువు సేవ ఎన్నటికి ఆగని ఒక జీవనది వంటిది. అందుకే మహనీయులందరూ సద్గురువు కోసం నిద్రాహారాలు మాని, పరుగులు పెట్టారు. ప్రాణాలు ధారపోసి అన్వేషించారు. సద్గురువుల పాదధూళితో ఈ నేల పవిత్రను సంతరించుకుంది. సద్గురువు సత్యస్వరూపుడు. తాను సత్యంపైనే ఆధారపడి జీవిస్తాడు. గురువు ప్రతిభకు,గురువు మహిమకు సత్యమే ఆధారం. గురువు వైభవం సత్యంమీద ఆధారపడి శోభిస్తే..గురుదేహం వారి గురుపాదాల మీద



ఆధారపడి ఉంటుంది. అందుకే, గురు పాదాలనుసేవించినా, సత్యాన్ని సేవించినట్టే, సత్యాన్ని పూజించి నట్టే. గురుపాదాలను హృదయపీఠంలో ప్రతిష్టించుకుంటే..సత్యాన్ని హృదయంలో ప్రతిష్టించుకున్నట్టే. విశిష్టాల్లోకెల్లా, విశిష్టమైనది గురుపాదాలు. అన్ని రకాల అనా చారాలను, అదృశ్యం చేసే ఒకే ఒక పూజ.. గురువు పాదపూజ.గురవు మన ముందు వ్యక్తిగా లేడు, తత్వంగా ఉన్నాడు. దైవం తనస్వహస్తాలతో రచించిన పవిత్ర గ్రంథంవంటివారు. దైవశాసనం వంటివారు. దైవశ్వాస వంటివారు. దైవవాణి వంటివారు. దైవ హృదయం వంటివారు. దైవాన్వేషణలో ఎన్నో మార్గాలున్నాయి. కానీ అత్యంత సనాతన హిందూ ధర్మ శాస్త్ర ఆచరణకు అనుసంధానంగా..ఉన్న మార్గమే సూఫీ తత్వం. అవతార్ మొహర్ బాబా, షిర్డి సాయిబాబా, వేమన, గురునానక్, భక్త తుకారాం, హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి బాబా ( విజయనగరం) ఇలా ఎందరో...వారి ఆధ్యాత్మిక ఆలంబనలో వారే ఖాదర్ బాబా. విశ్వశాంతి వేదికగా విజయనగరాన్ని కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో..ఈ నేలకు పవిత్రను చేకూర్చి అడుగుపెట్టారు.

ఎంతో నిగూఢమైన..నిశ్శబ్ధమైన...నిశ్చలమైన దైవజ్ఞాన మార్గం సూఫీయిజం. ఏకేశ్వర, సర్వేశ్వరవాదాలని సమన్వయం చేయగల సాధనాయోగం సూఫీయిజం. మహెూన్నతమైన సూఫీసంప్రదాయంలోంచి ప్రపంచవ్యాప్తంగా ఎందరో యోగులు, ఔలియాలు, సద్గురువులు అవతరించారు. వారికోవకు చెందినవారే షెహన్‌షా ఖాదర్‌షా ఖాదర్ వలి మహాత్మ. 1900 సంవత్సరంలో ఉద్భవించిన సూఫీ కిరణం. ఏ పాదస్పర్శతో సకల పాపాలు ప్రక్షాళనమౌతాయో...ఏ అమృత హృదయంతో బాధాతప్త హృదయం ఊరడిల్లుతుందో.... అలాంటి పావనమూర్తి. విజయనగరం మత్స్య గోపాలపురాన్ని... విజయనగరాన్ని ఇంకా చెప్పాలంటే భారతదేశానికి ఔన్నత్యానికి చేకూర్చారు. " మా దర్బారు ఒక దైవస్థానం. ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ దీని మీద హక్కు వుంది. ప్రపంచం ఎంతకాలం వుంటుందో అంతకాలం ఈ గడ్డ మీద ఆశాజ్యోతి వెలుగుతూనే ఉంటుందని భక్తులకు భరోసా ఇచ్చారు. ఎందరో భక్తులకు.. యాత్రికులకు... రోగులకు తన కరస్పర్శతో స్వస్థతచేకూర్చారు. లక్షలాదిమంది ఆకలిని తీర్చారు. రాజులైనా... సామాన్యుల లైనా అక్కడ సమానమే! కుల,మత,వర్ణ,వర్గ బేదాలు లేకుండా సమరసతని చాటిచెప్పారు. వారిలీలలుచూసినవారునేటికీ ఆ దర్బారును ఒదలకుండా ఉన్నారు. వారి జీవితాలను, కుటుంబాలను విడిచి అక్కడే ఆ స్వామి ఇంకా తమ మీద దయ చూపెడుతున్నాడని నమ్ముతూ వారి దర్గాను నిత్యం పూజిస్తునే వున్నారు. వారి నిరీక్షణలో నిజం ఉంది. వారి ఆర్తిలో ఖాదర్‌బాబా వారు ఉన్నారు. ఆ మత్స్యగోపాలపురమే నేటి బాబా మెట్ట. అది బాబావారి పేరుమీద సార్థకతను సంతరించుకుంది.

ఆనాటినుంచి...నేటిదాకా ఉన్న ఎనిమిది మహావృక్షాలు అష్టదిక్పాలకులై భక్తులను కాపాడుతున్నాయి. నిరంతరం ఆకలితీర్చే లంగర్‌ఖానా ఇప్పటికీ ఎందరికో కడుపునింపుతున్నాది. ఏనాడు ఏ సామాన్యుని ఆకలితీర్చేందో ఆ మొదటి అన్నం ముద్ద ఎందరి జీవితాలకు ఆశీసులుగా మారిందో...ఆ పవిత్ర, పావన మూర్తి పరమ పదించిసుమారు 58 సంవత్సరాలు దాటింది.

ఆధ్యాత్మిక విషయంలో భక్తునికి భగవంతుడు, శిష్యునకు గురువు ఆధారంగా ఉంటారు. అన్యులు ప్రారబ్ధమనే ప్రవాహంలోపడి కొట్టుకుపోతుంటే దైవకృపకు, గురుకృపకు నోచుకున్న అదృష్టవంతులు మాత్రం ప్రారబ్ధకర్మలను సులువుగా అధిగమించగలరు. గురుకృప మనోధైర్యాన్ని ఇస్తుంది. గతంలో మనం చేసిన పూజలు, పఠించిన శ్లోకాలు, స్తోత్రాలు వాటి ఫలితంగా గురుదర్శనం లభిస్తుంది. గురుదర్శనం వల్ల గతంలో మనం స్మరించిన నామాలు,పూజలను గురువు ఒకే నామంలో అవన్నీ ఉన్నాయని తెలియజేస్తాడు. ఆ సత్యాన్ని మనం మామూలుగా తెలుసుకోలేం. దానిని మంత్రంగా ఉపదేశిస్తాడు. పూర్ణపురుషుడైన గురువు లభించడం అంత సులువు కాదు. మనం ఎందరో దేవతలని ఉపాసిస్తుంటాం. అనేక రూపాల్లో..అనేక నామాల్లో పూజిస్తాం. గురువు ఏకరూపంలో..ఏకనామంతో వాటిని అనుసంధానం చేయగల శక్తివంతులు. నిరాకారాన్నికూడా ఏకనామంలోకి తీసుకు రాగలరు. అయితే మనకు తపన, తగిన ఉపాసన కావాలి. ఎవరి సంస్కారాన్ని బట్టి ఆ స్థాయిగల గురువు వారికి దొరుకుతారు. దీనిలో ఏ వైరుధ్యం లేదు. గురువుకు స్థాయి బేధం కాదు. ఇక్కడ శిష్యుని స్థాయి భావంగా భావించాలి. తగిన గురువు దగ్గరకు చేరాలంటే "హస సోహం' పఠనం, హా కారం-శివ శబ్దం అంటే శివుడు మరియు శక్తి ఐక్యమైనటువంటిది (ఏకమైనటువంటిది) హంసశబ్దం. ఆ శబ్దమే గురువు. కనుక దానిని జపించే వారికి గురువు స్థూలంగా కనిపించకపోయినా..సూక్ష్మరూపంలోనైనా లభిస్తాడు.







ఎంతో నిగూఢమైన..నిశ్శబ్ధమైన...నిశ్చయమైన దైవజ్ఞాన మార్గం సూఫీయిజం. ఏకేశ్వర,సర్వేశ్వర వాదాలని సమన్వయం చేయగల సాధనాయోగం సూఫీయిజం. మహెూన్నతమైన సూఫీసంప్రదాయంలోంచి ప్రపంచవ్యాప్తంగా ఎందరో యోగులు, ఔలి యాలు, సద్గురువులు అవతరించారు. వారికోవకు చెందినవారే షెహన్‌షా ఖాదర్‌షా ఖాదర్ వలి మహాత్మ. 1900 సంవత్సరంలో ఉద్భవించిన సూఫీ కిరణం. ఏ పాదస్పర్శతో సకల పాపాలు ప్రక్షాళనమౌతాయో...ఏ అమృత హృదయంతో బాధాతప్త హృదయం ఊరడిల్లుతుందో.... అలాంటి పావన మూర్తి. విజయనగరం మత్స్యగోపాలపురాన్ని... విజయనగరాన్ని ఇంకా చెప్పాలంటే భారతదేశ నికి ఔన్నత్యానికి చేకూర్చారు. " మా దర్బారు ఒక దైవస్థానం. ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ దీని మీద హక్కు వుంది. ప్రపంచం ఎంతకాలం వుంటుందో అంతకాలం ఈ గడ్డ మీద ఆశాజ్యోతి వెలుగుతూనే ఉంటుం' దని భక్తులకు భరోసా ఇచ్చారు. ఎందరో భక్తులకు..యాత్రికులకు...రోగులకు తన కరస్పర్శతో స్వస్థతచేకూర్చారు. లక్షలాదిమంది ఆకలిని తీర్చారు. రాజులైనా... సామాన్యులలైనా అక్కడ సమానమే! కుల,మత,వర్ణ,వర్గ బేదాలు లేకుండా సమరసతని చాటిచెప్పారు. వారిలీలలు చూసినవారునేటికీఆ దర్బారును ఒదలకుండా ఉన్నారు. వారి జీవితాలను, కుటుంబాలను విడిచి అక్కడే ఆ స్వామి ఇంకా తమ మీద దయ చూపెడుతున్నాడని నమ్ముతూ వారి దర్గాను నిత్యం పూజిస్తునే వున్నారు. వారి నిరీక్షణలో నిజం ఉంది. వారి ఆర్తిలో ఖాదర్‌బాబా వారు ఉన్నారు. ఆ మత్స్యగోపాలపురమే నేటి బాబా మెట్ట. అది బాబావారి పేరుమీద సార్థకతను సంతరించుకుంది. ఆనాటినుంచి...నేటిదాకా ఉన్న ఎనిమిది మహావృక్షాలు అష్టదిక్పాలకులై భక్తులను కాపాడుతున్నాయి. నిరంతరం ఆకలితీర్చే లంగర్‌ఖానా ఇప్పటికీ ఎందరికో కడుపునింపుతున్నాది. ఏనాడు ఏ సామాన్యుని ఆకలితీర్చేందో ఆ మొదటి అన్నం ముద్ద ఎందరి జీవితాలకు ఆశీసులుగా మారిందో...ఆ పవిత్ర, పావన మూర్తి పరమపదించిసుమారు 58 సంవత్సరాలు దాటింది. వారిగూర్చి అక్షర నీరాజనం.

విజయనగరానికి చెందిన శ్రీఖాదర్ బాబా నాగపూర్‌లో వేంచేసియున్న సూఫీ సద్గురువులు హజరత్ తాజుద్దీన్ బాబా తాజుల్ ఔలియా (ర.అ) వారి శిష్యులో అగ్రగణ్యులు. ఖాదర్ బాబా వారి వంశీయులు తిరుచునాపల్లి రాజవంశానికి చెందిన వారు. తల్లిదండ్రులు విజయనగరంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. శ్రీఖాదర్‌బాబా వారు బాల్యంలోనే సాధువులను, సత్పురుషుల చరిత్రలను అధ్యయనం చేసేవారు. వారి పట్ల అపారమైన గౌరవంతో ఉండేవారు. మానవజీవిత పరమార్థం ఆధ్యాత్మిక వికాసమని గ్రహించారు. వీరికి మంచి ఉద్యోగం ఇస్తామని అనేక కంపెనీలు ముందుకు వచ్చాయి. దేనికీ తలొగ్గలేదు. స్థానిక కస్పా హైస్కూల్ (నేటికీ వుంది.) విద్యనభ్యపించేవారు. ఆరోజుల్లో హజరత్ తాజుద్దీన్ బాబా (నాగపూర్) వారు తన ప్రేమ పూర్వక సందేశాన్ని విన్పించేందుకు తన శిష్యులైన ఒకరిని వారిపేరుకూడా (హజరత్ బాబా ) విజయనగరం పంపించారు. వారు విజయనగరంలో కస్పా హైస్కూల్‌కు వచ్చారు. అకస్మాత్‌గా బాలుడైన ఖాదర్‌బాబా వారిని చూశారు. తన చేతిలో ఉన్న అరటి పండుని తినమన్నారు. అక్కడగల ఉపాధ్యాయులతో వీరికి మీరేం చదువుచెప్పగలరు? వీరు పుట్టుకతోనే అన్నీ నేర్చుకుని వచ్చారని తెలిపారు. అయితే అవన్నీ తనకు తెలియనట్టు ఖాదర్‌బాబా వారు మౌనం వహించారు. ఒకరోజు తన తండ్రి తన ఆశయాన్ని తెలిపారు. నాగపూర్‌లో ఉన్న అయిదుగురు సాధువులకు అయిదు రాగినాణాలు ఇస్తానన్నానని..తను ఉన్నా..లేకున్నా వాటిని వారికి అందించి తనమొక్కు తీర్చమన్నారు. సరే! అని ఖాదర్‌బాబా వినమ్రంగా తలూపారు. ఆ రోజు సాయంత్రమే ఖాదర్‌బాబావారి తండ్రిగారు ఈ లోకాన్ని విడిచారు. కొద్దిరోజులు మౌనంలో గడిపిన ఖాదర్‌బాబా వారు నాగపూర్ పయనమయ్యారు. బాబా వారు నాగపూర్ చేరుకున్నారు. అక్కడ హజరత్ తాజుద్దీన్ బాబా వారిని దర్శించుకున్నారు. అయినా తనకు ఏదో వెలి తిగా వుంది. తాజుద్దీన్ బాబా వారు పిచ్చివానిలా మాట్లాడటం..వికారంగా చేష్టలు చేయడం తనకు బోధపడలేదు. ఇతనేం మహనీయులు? అని తను తనలోనే తర్కించు కుంటున్నారు. ఇంతలో ఎక్కడనుంచి వచ్చారో తెలియదు తాజుద్దీన్ బాబా వారు. " ఇక్కడ సందేహాలకు తావులేదు." అని చెప్పి అంతలోనే మాయమయ్యారు. తండ్రిమాటను తీర్చి సాధువులకు రాగినాణాలు అందించి అక్కడ ఉండాలో లేదో తటపటాయిస్తుండగా..తనకు తెలియకుండానే ఆరోజు అక్కడ వున్నారు. సూఫీమహనీయుల భావాలను, సందేశాలను, ప్రవచనాలను అర్థం చేసుకోవటం సామాన్యులకు సాధ్యం కాదు. కానీ, తాజుద్దీన్ మహనీయుల ప్రవచనాలను సులువుగా అర్థం చేసుకున్నారు ఖాదర్ బాబా.

ఖాదర్‌బాబాను పరిశీలించిన తాజుద్దీన్ బాబావారు ఖాదర్ బాబావారిని తన ఆశ్రమంలో ఉండమని తెలిపారు. మర్నాడు తనను మొదటిసారి విజయనగరంలో కలిసిన హజరత్ బాబా అడవికి వెళ్ళి కట్టెలు కొట్టితెమ్మన్నారు. వారి మాటను శిరసావహిస్తూ అడవికి వెళ్ళారు. ఎప్పుడూ ఇలాంటిపనులు చేయని ఖాదర్ బాబా వారికి చేతులు బొబ్బలు ఎక్కాయి. అది గమనించిన తాజుద్దీన్ బాబా వారు హజరత్ బాబాకు తన చేతులు చూపించి "నా చేతే కట్టెలు కొట్టిస్తావా? అని బొబ్బలు ఎక్కిన చేతులను ముందుకు చాచారు. అది గమనించిన మిగతా భక్తులు ఖాదర్ బాబా ఎవరో తెలుసుకున్నారు. వెంటనే తాజుద్దీన్ బాబా వారు నాకు ..ఖాదర్‌కు బేధం లేదు. మేం ఇద్దరం ఒకటే! అని ప్రకటించారు. కేవలం మూడు రోజుల్లో హజరత్ తాజుద్దీన్ బాబా వారి ఆశీసులు..మహత్తులు..పొంది విజయనగరం వచ్చారు ఖాదర్ బాబా.. తదుపరి స్థానిక మచ్చకొండ (నేటికీవుంది) అక్కడ తపస్సు చేశారు. ప్రాపంచిక విషయాలను విసర్జించి..విరక్తితో ఒంటరిగా తపస్సు చేసుకుంటున్న ఖాదర్ బాబా వారిని అక్కడ వున్న పల్లెవారు రోజూ దర్శించుకునేవారు.. కేవలం వారిచ్చే తేనేరు సేవించి వారి కష్టాలను, కడగండ్లను తీర్చేవారు. అలా ప్రపంచానికి తన మహత్తు తెలిసింది. కుష్టిరోగులు వచ్చి ఏ మందూ లేకుండానే వారి దర్శనభాగ్యంతో స్వస్థత పొందడంతో బాబా వారి పేరు వినతికెక్కింది. తదుపరి కొండమీద నుంచి బాబా వారిని క్రిందగల మైదానప్రాంతానికి రమ్మని ప్రార్థించారు. వారికోరిక మేరకు వచ్చారు. అక్కడ ఒకచిన్న పాక వేశారు. దానిలో రోజూ ధ్యానం చేసేవారు. ఇలా భక్తుల రాకపోకలు పెరగడంతో బాబా వారు అక్కడ లంగర్‌ఖానా ఏర్పాటు చేసి భక్తుల ఆకలిని కూడా తీర్చేవారు. కేవలం చిటికెడు విభూతి, రెండు గులాబీ రెక్కలు ప్రసాదంగా ఇచ్చికడుపారా ఆహారంపెట్టి వారిని పంపించేవారు. ఎలాంటి వ్యాధిగ్రస్థులైనా బాబావారి చేతి చలువతో సంపూర్ణ ఆరోగ్యవంతులు అవటంతో బాబావారి దర్శనం కోసం వివిధ రాష్ట్రాలనుంచి భక్తులు వచ్చి వారి ప్రసాదం స్వీకరించేవారు. కొందరు అక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. కొన్నాళ్ళకి విజయనగరం కడపటి మహారాజు కీ.శే. పి.వి.జిరాజా వారు వేంచేశారు. వారికి సంతానం కలుగలేదని బాబావారికి తెలిపారు. వెంటనే బాబా వారు రెండు గులాబీ రేకులు ఇచ్చి వీటిని బార్యాభర్తలు తినండి అన్నారు. వారి చేతితో ఇచ్చిన ఆ మహఅద్భుత ప్రసాదంతో శ్రీపి.వి.జి రాజు వారు ఇద్దరి సంతానం పొందారు. వారే కీ.శే. ఆనందగజపతిరాజు, మరియు ప్రస్తుత కేంద్రమాజీమంత్రి అశోక్‌గజపతిరాజు. వెంటనే రాజుగారు బాబావారి పేరుమీద 35 ఎకరాల స్థలాన్ని రాశారు. కందాళ‌హేమసుందర్‌తిలక్(స్వాతంత్ర్య సమరయోధులు, మాన్సాస్ మాజీ ఛైర్మన్) వారు దానిని రిజిస్టర్ చేయించారు. ఆనాడు బాబావారు నిర్మించిన మంచినీటి బావి ఎన్నో వేసవికాలాలను చూసినా చుక్క నీరు ఎండకుండా నేటికీ ఎందరికో దాహార్తిని తీరుస్తున్నాది. ఒకరోజు బాబావారి దగ్గరకు ఒక రైతు వచ్చి తన కొబ్బరి తోటకు కాపు రావటం లేదని మొరపెట్టుకున్నాడు. అది విన్న బాబావారు రెండు తలలతో కొబ్బరి కాస్తుందని తెలిపారు. అలాగే రెండు తలల కొబ్బరి కాయలు కాసాయి. వాటి చిత్రం నేటికీ భక్తులు చూడవచ్చు. వారి తదనంతరం వారి ప్రియశిష్యులు శ్రీఅతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబా (చీమలపాడు) వారు వచ్చి బాబా వారి ఆశయ సాధనకు తన జీవిత కాలాన్ని కుటుంబుభ్యులతో కలిసి బాబా వారి ఆశయ సాధనకు కృషి చుస్తున్నారు. లక్షలాది మందికి ఆకలిని తీరుస్తూ 70 ఏళ్ళుగా బాబా వారి లంగర్‌ను, దర్బార్‌ను సుందర నందన వనంగా మార్చారు. నేడొక పర్యాటక, ఆధ్యాత్మిక సౌరభం అది. ప్రశాంతతకు, పవిత్రతకు, పరమపథసోపానికి తొలిమెట్టు అది.



## అనకాపల్లిలో ప్రారంభమైన ఎఎన్ఆర్ వెంచర్

అనకాపల్లి : మండలంలో సంపతిపురంలో ఎఎన్ఆర్ ఎస్టేట్స్ ఇన్ ఫ్రాక్ట్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ వారిచే నూతనంగా హౌసింగ్ లేఅవుట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ వెంచర్‌ను చైర్మన్ అడబాల నారాయణమూర్తి ప్రారంభించి, అనంతరం బ్రోచర్లు విడుదల చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రాజెక్టులు చేసామని అలాగే సంపతిపురం లే అవుట్‌లోలోకూడా లాభాలు ఆశించకుండా, చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పిళ్లా నిర్మల, కడిమిశెట్టి రాంజీ, మేనేజింగ్ డైరెక్టర్ అడబాల పాండురంగారావు, తదిరులు హాజరయ్యారు. మొదటి కొనుగోలు దారులకు, కడిమిశెట్టి రాంజీ చేతులుమీదుగా ప్లాట్ బాండ్ అందజేయడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి పీలా నిర్మాల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వేగి గోపీకృష్ణ, పిళ్లా అర్జునరావు, గొన్నాబత్తుల వెంకటరమణ, కోట్ని అయ్యన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిపిగా సన్యాసిదేముడు

నాతవరం : నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు ఉత్తమ ఎంపిపిగా ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో నాతవరం ఎంపిపి ఉత్తమ ఎంపిపిగా ఎంపికయ్యారు. రాష్ట్రంలో 13 మంది ఎంపిపిలను ఎంపిక చేయగా మన విశాఖ జిల్లా నుండి నాతవరం ఎంపిపి ఒక్కరిని ఉత్తమ ఎంపిపిగా ఎంపిక కావడం విశేషం.

ఈ నెల 24న అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తారన్నారు.

ఎంపిపికి పలువురు అధికార్లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## కేంద్రం తెదేపా ప్రభుత్వం పై కక్షసాధింపును మానుకోవాలి

గాజువాక: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాష్ట్రంలోని తెదేపా ప్రభుత్వం కక్షసాధింపు దోరణి మానుకోవాలని డిమాండ్ చేసారు. సోమవారం జీవీయంసీ 50వ వార్డులో ఎన్‌టిఆర్ కూడలి నుంచి తెదేపా శ్రేణుల ఆద్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని 10కిమీమేర నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రకు ప్రత్యేక హెూదా ప్రకటిస్తానని నమ్మించి తెదేపా ప్రభుత్వాన్ని మోసం చేసిందని ఆందోళనను వ్యక్తం చేసారు. ప్రత్యేకహెూదా సాధనకు ఆంద్రాలోని భాజపాశ్రేణులు తెదేపాతో కలిసి పోరాటం చేసి ఆంధ్రుల మని నిరూపించుకోవాలన్నారు. హెూదా సాధించేవరకు పోరాటం ఆగదని, హెూదా ప్రకటించకపోతే రానున్న ఎన్నికలలో భాజపాకు కాంగ్రేస్ పార్టీ గతే పడుతుందని జోష్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పల్లాశ్రీను, దొడ్డిరమణ, దేవుపల్లిసీతారం, ప్రసాదులశ్రీను, పప్పురాజారావు, పులివెంకటరమణ, సుజాత, ఆదిలక్ష్మి, మంజుల, లక్ష్మి, ఉమ, మంగ, అప్పలరాజు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## చురుగ్గా రికార్డుల స్వచ్ఛీకరణ

గొలుగొండ : మండలంలో గల పలు గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు స్వచ్ఛీకరణ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ పి.అంబేద్కర్ అమ్మపేటలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల 38 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూపరమైన రికార్డులు పరిశీలించి సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రస్తుతం ఐదు రెవెన్యూ గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని రికార్డులు కలిగి ఆన్‌లైన్‌లో భూముల వివరాలు లేని రైతులు దరఖాస్తులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట విఆర్‌ఒ పడాల్ రైతులు ఉన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని దర్నా

నర్సీపట్నం : అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని చెప్పారు. పేద ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ప్రజలను దోపిడి చేస్తున్న రాజ్యాంగేతర జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధి హామీ పని దినాలకు 200 రోజులకు పెంచి కూలీ రోజుకు రూ.300లు ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. దశాబ్ధల తరబడి సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు జి.గురుబాబు, డిసిహెచ్.రాజుబాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శివలంక కొండలరావు, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, రూరల్ సెక్రటరీ శ్రీరామ్మూర్తి, మండలాల కార్యదర్శులు నాగేశ్వరరావు, జోగిరాజు, అజయ్‌బాబు, పట్టణ సమితి సభ్యులు శ్రీనివాస్‌చౌదరి, మహిళా సమాఖ్య నాయకులు సూర్య, నర్సీపట్నం, బయపురెడ్డిపాలెం, బలిఘట్టంకు చెందిన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తిగత ప్రమాద బీమా తప్పనిసరి

**- చట్టాలు కఠినంగా అమలు చేయాలి - పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు**





విశాఖపట్నం : ఎవరైనా వ్యక్తి ప్రమాదం బారిన పడితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కుటుంబాలకు కొంత ఊరట నిచ్చేలా ప్రతీ వ్యక్తి ప్రమాద బీమాను తప్పనిసరిగా చేసుకోవాలని పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు తెలిపారు. సోమవారం ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగిన 29వ రహదారి భద్రతా వారోత్సవాల్లో ముఖ్య అతిధిగా ఎం.పి. హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు తగ్గించడానికి ప్రమాణాలను, నిబంధనలను పాటించాలని అన్నారు చట్టం లోని అంశాలను కఠినంగా అమలు జరపాలని కోరారు. సీటు బెల్ట్‌ను, హెల్మెట్‌ను తప్పక వాడాలన్నారు. విశాఖపట్నం జిల్లాలో ఈ ప్రమాదాల సంఖ్య తగ్గించడంలో రాష్ట్రంలో ముందున్నందుకు అధికారులను అభినందించారు. దేశంలో బీమా కోసం అనేక పథకాలు అమలులో వున్నాయని, వీటిపై అవగాహన కలిగించాలని అన్నారు. డ్రైవర్ల పని కాలం ఎక్కువగా వుంటే రెండవ డ్రైవర్ తప్పనిసరిగా వుండేలా చూడాలన్నారు. డ్రైవర్ల పని ఒత్తిడి అధికంగా వుండడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని, 8 గంటల కంటే ఎక్కువ కాలం ప్రయాణించకుండా నిబంధ నలు పాటించాలన్నారు.

శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సెల్‌ఫోన్ డ్రైవింగ్ లను, డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులను కఠినంగా చూడాల న్నారు. ఇలాంటి కేసులకు ఏ ఒక్కరూ ఇలాంటి సిఫార్సులు చేయకూడదని, శిక్షలు వుంటేనే ప్రమాదాలను నివారించగల మని అన్నారు. రవాణా శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఏటా రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి 30 వరకూ నిర్వహించే ఈ వార్సోత్సవాల్లో ప్రారంభం నాడు లారీల ఓనర్లతో కూడా సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. హెల్మెట్ వాడకం వలన ఈ ప్రమాదాల నివారణ తగ్గించవచ్చునని అంటున్నారు. ప్రతీ వాహనానికి ఇన్సూరెన్స్ తప్పక వుండాలని కోరారు.



ట్రాఫిక్ ఎపిపి కింజరాపు ప్రభాకరరావు, మాట్లాడుతూ బాధ్యతా రాహిత్యం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని, లేన్‌డిసిప్లేన్ పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌టిఓ రూరల్ ఖాన్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, రవాణా అధికారులు హాజరైనారు.

# అరకులో 69వ పాలకవర్గ సమావేశం




అరకులోయ : విశాఖ ఏజెన్సీ పాడేరు ఐటిడిఎ 69వ పాలకవర్గ సమీక్షా సమావేశం అరకులోయ ఏపి టూరిజం హరిత రిసార్ట్‌లో గోస్తనీ సమావేశ మందిరంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కిడారి మాట్లాడుతూ ఐటిడిఎ ఏర్పడి 68వ సంవత్సరం పూర్తి చేసుకని 69వ సంవత్సరం అడుగు పెడుతున్న సందర్భంగా 69వ పాలకవర్గ సమావేశం జరగడం చరిత్రలో నిలుస్తుందన్నారు. ఏజెన్సీలో ప్రధానంగా విద్య, వైద్యం, మంచినీరు, ఉపాధి కల్పనతో సహా అన్ని ప్రధాన శాఖలపై కూలంకుషంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలో ప్రతిశాఖకు చెందిన ఉద్యోగులు చిత్తశుద్ధితో తమ విధులను నిర్వహించినప్పుడే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి పథంలో చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో అమలుజరుగుతున్న అన్ని కార్యక్రమాలను శ్రద్ధతో పరిశీలించాకే అరకులోయ మండలం, పెదలబుడు పంచాయితీ తీసుకోవడం సిఎం ప్రాంతంపై శ్రద్ధ వహించారన్నారు. ఏజెన్సీలో వైద్యం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏజెన్సీలోని అన్ని ప్రధాన ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి పరుస్తూ 24గంటలు పనిచేసేటట్లు పూర్తిస్థాయి ఆరోగ్యకేంద్రంగా తీర్చిదిద్దేలా శ్రద్ధ కనపరచాలన్నారు. ఏజెన్సీలో గల గ్రామీణ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు తీరుపై పాలక వర్గ సమావేశంలో అధికారులను నిలదీశారు. గతంలో పాలకవర్గంలో తీసుకున్న పాలకవర్గ సమావేశ తీర్మానాలు అమలు జరిగేలా అన్ని శాఖ ల అధికారులు చొరవ తీసుకోవాలని ప్రభుత్వ విప్‌లు, అన్ని శాఖల అధికారులకు చేయకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు పాలకవర్గ ఛైర్మన్ జె.సృజన, ఐటిడి పిఓ రవి పటాన్‌శెట్టి, సబ్ కలెక్టర్ డి.కె.బాలాజీ, జెడ్పీసీఓ హరినారాయణ, జెడ్పీసీఓ అప్పారావు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



### స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి..!

ముంబయి: అంతర్జాతీయ పరిణామాలు, ఎఫ్ అండ్ వోల గడువు ముగియనుండటంతో ఆద్యంతం ఊగిసలాటల మధ్య సాగిన దేశీయ మార్కె ట్లు చివరకు స్వల్ప లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 35.19 పాయింట్లు లాభపడ్డాయి

# కరాటే వీరులు వీరే..



విశాఖపట్నం : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు ఈ నెల 20 నుండి 22 వరకు అధికారముగా నిర్వహించిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో విశాఖ నగరంనకు చెందిన కింగ్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నుండి ఐదుగురు బాలబాలికలు పాల్గొనగా వారిలో ముగ్గురు విజేతలుగా నిలిచారు.

**విజేతలుగా నిలిచిన వారిలో..**

10 సంవత్సరములు 25 కిలోల బాలికలు విభాగంలో జె.సిరి వెండి పతకము, 10 సంవత్సరములు 35 కిలోల బాలికల విభాగంలో ఎం. దుర్గాభవాని రజత పతకం, 10 సంవత్సరములు 30 కిలోల బాలుర విభాగంలో కె.ఎం. ఆశేష్ నాయుడు రజత పతకములను కైవసం చేసుకున్నారు. వీరికి కోచ్‌లుగా కెఎంఎఎ చీఫ్ సిహెచ్. శ్రీనువాస రావు, సిహెచ్ సాయిగిరీష్‌లు వ్యవహరించారు. వీరిని కెఎంఎఎ ఛైర్మన్ బొగ్గు శ్రీను, ఎస్‌కెడిఎ రాష్ట్ర కరాటే అధ్యక్షుడు కె.ఎం. శాస్త్రి, ఎస్‌కెడిఎ రాష్ట్ర సెక్రటరీ కీర్తన అభినందించారు. మరియు వీరి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచకప్ తర్వాత నిర్ణయం ప్రకటిస్తా

## సిక్సర్ల హీరో యువరాజ్ సింగ్



ఇండోర్: వచ్చే ఏడాది ప్రపంచకప్ తర్వాత తాను ఇక క్రికెట్‌లో కొనసాగుతానా? లేదా? అన్న విషయంపై నిర్ణయం ప్రకటిస్తానని స్పష్టం చేశాడు సిక్సర్ల హీరో యువరాజ్ సింగ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున యువీ ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా యువీ మీడియాతో మాట్లాడుతూ... ఫార్మాట్‌తో సంబంధం లేకుండా 2019 వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నాను. వచ్చే ఏడాది ఇంగ్లాండ్, వేల్స్‌లో ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా టోర్నీలో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అందుకే అప్పటి వరకు సమయం తీసుకున్నా అని చెప్పాడు యువీ.

గత పదిహేడు పద్దెనిమిది ఏళ్ల నుంచి క్రికెట్ ఆడుతున్నాను. ప్రతి ఆటగాడు ఏదో ఒక రోజు తన ఆటకు దూరం కావాల్సిందే. ఇందులో నాకేమీ మినహాయింపు లేదు. నేను ఏదో ఒక రోజు రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే. అందుకే 2019 తర్వాత నా క్రికెట్ కెరీర్‌పై కీలక నిర్ణయం ప్రకటిస్తా అన్నాడు యువీ. అనంతరం ఐపీఎల్ గురించి మాట్లాడుతూ... ప్రస్తుతం మా దృష్టి లీగ్‌లు ముగిసే సరికి తుది నాలుగులో చోటు దక్కించుకోవడంపైనే ఉంది. ఈ ఏడాది మా జట్టు అటు బ్యాటింగ్... ఇటు బౌలింగ్ విభాగాల్లో చాలా బలంగా ఉంది. తుది నాలుగులో చోటు దక్కించుకోవడంపై ఆశాభావంగా ఉన్నాం. ఇక ఆ తర్వాత ఫైనల్. గేల్ చాలా బాగా ఆడుతున్నాడు. అతనో గొప్ప బ్యాట్స్‌మన్. అంతేకాదు ప్రపంచంలోనే భయంకరమైన క్రికెటర్ కూడా. మైదానంలో తానే బాస్‌లా ఫీలవుతుంటాడు. మైదానం వెలుపల మేమిద్దరం ఎప్పటి నుంచో మంచి స్నేహితులం. తన ఫామ్‌ని తిరిగి అందుకుని రాణిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది అని యువీ చెప్పాడు. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు విజయం సాధిస్తుందో ముందే చెప్పడం చాలా కష్టం. తనదైన రోజు ఏ జట్టైనా విజయం సాధిస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు చాలా బాగా ఆడుతున్నాయి అని యువీ వివరించాడు.

# యువత భక్తి భావాలతో మెలగాలి

**ప్రతీ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలి**

**ఘనంగా శ్రీ శ్యామలాంబా అమ్మవారి వార్షిక మహోత్సవాలు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు)**





కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 41వ వార్డు శ్యాంనగర్ కాలనీలో కొలువైఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి వార్షిక మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాథ్, యువ నాయకులు కార్తీక్ కుట్టా , అజయ్‌బాబు స్వీయ నిధులతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన క్యాక్రమానికి హాజరై భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు రెండు వేల పైచిలుకు భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ నేడు యువత భక్తి భావాలు కలిగి ఉండాలని, భక్తి భావాలు ఉన్ననాడు మానవతా విలువలు కలిగి ఉంటాయని, చెడు ప్రవర్తనకు దూరంగా ఉంటారని అన్నారు. ఇటువంటి సత్పురుషులే సమాజానికి మంచి కార్యక్రమాలు అచరించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి ఈశ్వరరావు (మర్రిపాలెం చిన్న), ముదపాక శ్రీను, దుబాయి అప్పారావు మరియు ఆలయ కమిటీ సభ్యులు నారాయణరావు, గేదెల శ్రీను, ఆయిల్ రమణ, మరియు తదితర భక్తులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com